ఫినేహాసు (జెబప్రేమ్)

సంఖ్యాకాండం 25

ఫినెమోసు ఆరోను మనుమడు, ఎలైజరు కుమారుడు, ఇశ్రాయేలీయులు వాగ్దానదేశము బయలుదేరి వెళ్ళిరి. దేవుడు వారిని బానిస చెరనుంచి విడిపించెను. దేవుని హస్తము వారిపై ఉండెను గనుక వారు ప్రయాణము చేసి వెళ్ళిన దేశములోని ప్రజలందరూ వారిని చూసి భయపడిరి వారు ప్రయాణిస్తూ వెళ్తున్న దేశములలో మావోబు ఒకటి బలాకు కుమారుడైన బాలాము, ఇశ్రాయేలీయులను శపించకోరెను. బాలాము నోరు విప్పి శపించనేరెను, కానీ అతని నోటి వెంబడి ఆశీర్వాద వచనములు వచ్చెను. అయితే మావోబు, బిలాముతో తమ దేవుడైన బాలను ఇశ్రాయేలీములు ఆరాధించులాగున చేయమనెను. బాలాము అందమయిన స్త్రీలను పంపి, ఆకర్షించి ఇశ్రాయేలీములను విగ్రహారాధన వైపు మళ్ళించెను. వారు పన్నిన వలలో ఇశ్రాయేలీయలు పడిరి. ఆ విధంగా పాపమువైపు మళ్ళిరి. ఆ విధంగా ఇశ్రాయేలీయులు మోయబురాండ్రతో వ్యభీచారము చేయసాగిరి ఆవిధంగా వారు విగ్రహారాధన వైపు పూర్తిగా మళ్ళిరి. వారు బలులు అర్పించిన దానిని తినసాగిరి, వారు మోయబుల దేవునికి సాష్టాంగపడిరి. వారు బాలాము చెప్పిన రీతిగా పూర్తిగా దేవునికి వ్యతిరేకముగా చేస్తూ దేవుని ఆగ్రతకు కారణమయ్యిరి.

పరిణామంః ఆ దినము ఇరవయ్యి నాలుగువేల మంది ఇశ్రాయేలీయులు మరణించిరి, తెగులు చేత. అడుగవలసిన ప్రశ్న : మనలను ఎంతగానో ప్రేమించే దేవుని ఉగ్రత ప్రభావం మన మీద ఉంటుందా?

మనము అందరము కలిసి ఆలోచించాల్సినది ఏమనగా, ద్వేషము చూపే ప్రేమ అపవిత్రాత్మ ద్వారా వచ్చేది, దేవుని ద్వారా కాదు. బైబిలు ఇది చెప్పడం లేదు.

దేవుడు మోషేకీ ఆజ్ఞాపించాడు, ప్రజలు చేస్తున్న పాపములను గురించి వెలుగులోకి తెమ్మని. ఆ రోజు ఇశ్రాయేలీయులు ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునొద్ద ఏడ్చుచుండిన ఇశ్రాయేలీయుల సర్వసమాజము యొక్క కన్నులయెదుటను, ఇశ్రాయేలీయులలో ఒకడు తన సహోదరుల యొద్దకు ఒక మిద్యాను స్త్రీని తోడుకొని వచ్చెను. యాజకుడైన అహరోను, ఫినెహాను అది చుచి, సమాజము నుండి యిటెను చేత పట్టుకుని, ఆ స్త్రీని కడుపులోగుండ దూసిపోవునట్లు పొడిచెను. అప్పుడు ఇశ్రే యేలీయులలో నుండి తెగులు నిలిచిపోయెను.

ఆ మిద్యా స్త్రీ చేసిన పాపము ఏమి? ఆ స్త్రీ ఆ శిక్ష గుండా ఎందుకు వెళ్ళవలసి వచ్చింది వాస్తవానికి చాలాదురంగా ఉంటుంది. దేవుని ఉగ్రతతో ఇరవయ్యి నాలుగువేల మంది ఇశ్రాయేలీయులు తెగులు బారిన పడి మరణించిరి. మోషే ఇశ్రాయేలీయులలో పెద్ద లతో ఒక గుంపులి నడిపిస్తు ఉన్నాడు. ప్రవేశ ద్వారము వద్ద ప్రజలు రోదిస్తున్నారు కానీ ఆ స్త్రీ చేసిన పాపము దేవునికి విరుద్ధంగా ఉందని, మోషే ఎదుటను వారు గుడారములోకి తీసుకుని వెళ్ళిరి.

ఆ విధంగా పాపము మనలను చేయును. మనను చేసిన పాపము, వాస్తవాలు నుండి మన కన్నులను కప్పివేయును.

ఫినేహాసును ~~ఈ~~ కథలో ~~ఈ~~ నాయకుడిగా చేసిన అంశము ఏది?

ఫినేహాసు వాస్తవానికి చాలా దగ్గరగా ఉన్నాడు . దేవుని ఆలోచన రీతిగా ఆలోచించాడు. దేవుడు మోషే ఇచ్చిన సాక్ష్యము ఫినేహాసు నా ఉగ్రతను ఇశ్రాయేలీయుల నుండి తీసివేసినాడు. అతను దేవుని విషయముందు ఆసక్తి గలవాడై ఇశ్రాయేలీయుల నిమిత్తము ప్రాయశ్చిత్తము చేసెను.

నీవు ఏ విషయము, ఎవరి పట్ల ఆసక్తి కలిగి ఉన్నావు? చాలా సార్లు మనము దేవుని పట్ల కాకుండా మన పట్ల మన విషయాల పట్ల ఆసక్తి కలిగి ఉంటాము మన విషయాల పట్ల అతిగా ఆలోచించి సమాజంలో హీరోలాగా ఉండొచ్చు.కానీ దేవుని దృ ష్టిలో జీరోగానే ఉంటాము.

ఫినేహాసు దేవుని విషయము పట్ల ఆసక్తి అతన్ని దేవుని దృష్టిలో గొప్ప నాయకునిగా ఉంచింది. ఫినేహాసు తన పట్ల కన్నా దేవుని పట్ల ఎక్కువ ఆసక్తి కలిగి ఉన్నాడు. దాని ద్వారా దేవుని నిరంతర ఆశీర్వాదము అతని తరతరములకు వ్యాపించెను.

ఆ రీతిగా అదే గొప్ప దేవుని వాగ్దానము మన పై కూడా దేవుడు కురిపిస్తాడు. ఒకవేళ మనము దేవుని విషయాల పట్ల ఆసక్తి కలిగి ఉంటే.

అనుకరణ

1. దేవుని రూపం గూర్చి నీకు ఆలోచన ఏ రీతిగా ఉన్నది.

2. దేవుని పట్ల ఆసక్తి నుండి, దేవుని ఆలోచన నుండి, వాస్తవము నుండి, నిన్ను, నీ ఆలోచనను దూరం చేస్తున్న విషయాలు ఏమి?

3. నీ విషయాల కంటే, దేవుని విషయాల పట్ల ఆసక్తి ఉందని, నీవు చేయవలసిన పనులు ఏమి?

**3.యాయేలు న్యాయాది పతులు 4:17-24**

ఒక యుద్ధ వాతావరణంలో సన్నివేశం  ఓడిపోయే పక్షిపై సైన్యాధిపతి యైన సీసెరా పారిపోయెను. కనానీయుడగు హెబెరు భార్యయైన యాయేలు నొద్దకు వెళ్ళెను. పట్టుబడకుండా ఉండుటకు ఇదే సురక్షితమైన స్థలం అని అనుకొనెను.

కనాను తెగలవారు ఇశ్రాయేలీయలకు సహాయకులు, అయినను హెబేరు వారు జబీను సైన్యంతో స్నేహసంబంధాలను కలిగి యున్నాడు- శత్రువుతో. వీరి తెగవారే ఇశ్రాయేలీయుల సైన్యం ఉన్న ప్రదేశం యొక్క అనుచరాన్ని ఇచ్చియున్నారు. తన భర్తవలె కాక యాయేలు ఇశ్రాయేలీయులకు రాజభక్తి కలిగి ఉండెను, కాని ఆ విషయాన్ని తన మనసులోనే ఉంచుకుంది.

సీసేరా కు ఆమె రాజభక్తికి సందేహించడానికి ఎలాంటి కారణం కనిపించలేదు. తనను రక్షించే అతను కూలెను. ~~ఈ~~ యొక్క స్త్రీ సమక్షంలో అతనికి ఎలాంటి హాని కనిపించలేదు. ఒక రాజభక్తి కలిగిన వ్యక్తి యొక్క భార్య. యుద్ధం అయిపోయింది, అలసిపోయి పారిపోతూ నమ్మకం గల వ్యక్తి వద్ద విశ్రాంతి తీసుకోవాలని, ఎలాంటి అపాయము అతని యొద్దకు రాగలదు?

. ఒక భాధ్యతాయుతమైన, ఉపచారంచేసే, గౌరవనీయురాలైన, ఒక ప్రియమైన భార్య అయినను ఒక ఉగ్రమైన నిబద్దత కలిగిన మరియు రాజభక్తి కలిగి అది ఒక సందేహం లేని విధేయతతో కూడుకున్న ఆచారవిరుద్దమైన పాత్రను పోషించి దేవుని ఆశ్చర్యకరమైన ప్రణాళికను నెరవేర్చి దేవుని ప్రజలకు విజయం చేకూరేలా తనకున్న భాధ్యతను బట్టి ఒక నిర్ధేసితమైన ఆలోచన ఆమె కలిగి ఉంది. చాలా ముఖ్యమైన సమయంలో ఎంతో ధైర్యసాహసాలను

ఆమె ప్రదర్శించి తన భాద్యతను నెరవర్చటలో ఎలాంటి ఊగిసలాట చూపలేదు. అప్పటివరకు ఆమె ఎవరికి తెలీదు కుటుంబాన్ని నడిపిస్తు సామాన్య జీవితం గడిపే ఒక స్త్రీ . అయితే దేవుడు ఇశ్రాయేలీ చరిత్రలో ఒక ప్రత్యేకమైన పాత్రపోషించుటకు ఆమెను సిద్దపరిచెను. దేవుడు తన హృదయంలో ఉంచిన కార్యాన్ని సాధించుటనో వెనుకాడలేదు.

దేవుని కార్యాన్ని నెరవేర్చడానికి మనకు ఎలాంటి కితాబు అవసరంలేదు. మనందరికి ఉన్న బలము తలాంతులను బట్టి దేవుని కార్యాన్ని నెరవేర్చవచ్చు

## (5)

న్యాయాధిపతులు 5:24-27

ఆ రోజులలో స్త్రీలు గుడారాలను పెట్టేవారు ఆమైదానంలో గుడారాలను నడపడంతో యాయేలు ఆమెకు తెలిసిన పని చేసి దేవుని ప్రజలకు విజయాన్ని చేకూర్చింది. ఒక చిన్న తలాంతు, వెంటనే తీసుకున్న నిర్ణయం సరైన సమయంలో పూర్తి విజయాన్ని దేవుడి ప్రజలకు తీసుకొని వచ్చింది. ఎవరోవచ్చి పనిచేస్తారని ఆమెవేచి ఉండలేదు. బారాకు వచ్చి పని చేసేవరకు ఆమె ఆగలేదు. ఆమెకు లభించిన అవకాశాన్ని అందుకనే ఒక గొప్పతెలి వైన స్త్రీ .

దేవుని కీర్తనలతో ఆరాధించుటకు డెబోరా దేవుని దృష్టిలో దీవించబడినదాయెను.

-యాయేలు వలె నీవును నీకుటుంబంలో ఒక్కదానిగా ఉన్నప్పుడు, దేవుని తట్టు తిరుగుదువా? లేక భయంతో గుంపుని అనుసరించుదువా?

– నీ భర్త కానీ, నీ భార్య కానీ, నీ సహోదరుడు కానీ, నీ స్నేహితుడు కానీ లేదా నీ నాయకుడు కానీ, ఒక అవిశ్వాసంలో పడిపోయిన నిర్ణయంతీసుకున్నప్పుడు, నీవెలా స్పందిస్తావు? అతని ఆలోచనను సమర్థిస్తావా? లేకపోతే ఎటువంటి నిర్ణయం తీసుకుటావు?

– నీ తలంతులను దేవుని మహిమ పరచుటకు ఉపయోగిస్తావా?

–యాయేలు అందరి స్త్రీలలా కాకుండా, గొప్పరీతిగా దేవుని మహిమపరుచుటకు విశ్వసించినది. అందకే ఆశీర్వదించబడినది. కాబట్టి మనము దేవునియందు విశ్వాసంతో సంసిద్ధమయిన యెడల ఎక్కడైనా,ఎలాగైనా, ఎవరిద్వారా అయినా దేవుడు మనకు సహాయపడతాడు విజయం అనుకరిస్తాడు



**5.హన్నా ః సమూయేలు 1ః1–2**

న్యాయాధిపతులు పరిపాలిచుచున్న సమయంలో జరిగి సంఘటన, హన్నా అను ఒక స్త్రీ ఉండెను. అందరూ తమ ఇష్టానుసారముగా ప్రవర్తించుచు వచ్చిరి. ప్రతీ సంవత్సరము ఎల్కానా ఒక లేవీయుడు, తన కుటుబంలో రామా నుండి షియో వరకు ప్రయాణము చేయుచుండెను, వారు ప్రవేశ ద్వారాము వరకూ మందసమును ఆరాధించుటకు కుటుంబముతో పాటరా వెళ్ళిరి. ఎల్కానాకు ఇద్దరు భార్యలు. అందులో ఒకరు హన్నా . హన్నాకి సంతానం కలుగలేదు ఆమె సవతి భార్య పినిన్నాతో చాలా బాధలు అనుభవించేది హన్నా ఎంతగానో దుఃఖముతో రోదించేది, ఆహారం కూడా మరచిపోయేది.

మనము ఎదుటివారు మనలను బాధపెట్టకుండా ఆపలేము, కానీ ఎదుటివారి బాధాకరమయిన మాటల నుండి ఏ విధంగా దూరంగా ఉండాలో నేర్చుకోవాలి.

దేవు డు తన గర్భ ద్వారాన్ని తెరవకపోయిన హాన్నా హృదయం ద్వారం దేవుని కొరకు ఎప్పుడూ తెరిచియుండేది. బాధలో హృదయంతో హన్నా రోదిస్తు ప్రభువుకి ప్రార్ధిస్తు ఉండేది. తన రోదనతో మూలుగుతున్నప్పుడు తన పెదవులు కదిలేవి కాని మాటలు క్షుణ్ణంగా అర్ధమయ్యేవి కావు. తన భర్త ఏలి తాను మత్తుతో త్రూగుతుంది అనుకున్నాడు. మనము గమనించిన దాంట్లో హన్నా ఒక మంచి పని కోసం ఏడుస్తు ఉంది. విశ్వాసాన్ని కోల్పోకుండా నిరంతరం ప్రార్ధనలో గడుపుతుండేది. నిజాయితీగా తన బాధను దేవునితో వ్యక్తపరిచేది దేని యందు విశ్వాసముంచి తన హృదయాన్ని కుమ్మరించింది. ఆమె వ్యక్తీకరణలో మార్పు గమనించవచ్చు నీ కృప చొప్పున నీ దాసులు దీవెన పొందురు గాక అలా తీసుకొని విశ్వాసంతో తాను ఆహారం తీసుకునెను. తన ముఖంలో మునుపటి పీలతనం లేదు. హన్నా ఫలితాన్ని చూడకపోయినా, తన విశ్వాసాన్ని ఎందుకు కోల్పోలేదు?

(7)

హన్నా దేవుని పట్ల కోపం రాకుండా ఎలా అణచుకుంది? తన భర్తని సవతిని నిందించకుండా, ఎలా సర్దుకుంది? ప్రవక్త అయిన ఏలీ పట్ల తాను ఎందుకు నిరాశా దృక్పధం కనిపించలేదు. దేవుని ఆశీర్వాదంతో పొందుకున్న బిడ్డను దేవుని సేవకు అప్పగించాలనుకున్న ఆలోచన గల ఏనీని ఎందుకు నిరాకరించలేదు. వీటన్నింటికి సమాధానం ఆమె ప్రార్ధనను చదివినప్పుడు అర్ధమవుతుంది దేవుని పట్ల ఎంతో నమ్మకం గలిగి ప్రార్ధించడం మొదలుపెట్టింది. ఆమెకి తన దేవుని గురించి తెలుసు.

దేవుని వలె ఎవరూ పరిశుద్ధంగా ఉండలేరు. దేవుడు తన్ను ఎరిగిన గొప్పదేవుడు, అతని ద్వారానే అన్ని నెరవేరబడతాయి. దేవుడు మరణము ఇచ్చును, జీవము పోయును అతను ఉగ్రత చూపును, తగ్గింపుగుణం కలవాడూనూ. భూమియొక్కపునాదులు దేవుడు చివరి దినములలో న్యాయము చేయువాడును. ఏలీ కుమారులు కుట్రపూరిత హృదయం గలవారు అయినా, హన్నా కుమారుడయిన సమూయేలు దేవునియందు ఆసక్తితో పెరిగినాడు. అందుకే గొప్ప నాయకుడిగా, ప్రవక్తగా ఎదిగాడు.

అనుసంధానంః

**1.** ఏ విషయములలోనయితే విశ్వాసం కోల్పోయి, ప్రార్ధించుట మానేసానో, ఆ విషయముల పట్ల విశ్వాసంతో ప్రార్ధించడం

**2.** దేవుని కొరకు ప్రత్యేకంగా సమయం వెచ్చించి, దేవుని లోతుగా తెలుకునుట.

## (8)

బత్షెబా భర్త ఊరియా ( సమయేలు)

చరిత్రలో ఎన్నో నేరాలు, అపవిత్రమయిన పనులు, జరిగినాయి. పవిత్ర గ్రంథంలో కూడా వీటి  గురించి ముదుగానే చెప్పబడినది. ఆదాము, అవ్వ వారు వివస్త్రులై, దేవుని నుండి దాచుకొనిరి కానీ వారు, తెలుకొనలేకపోయిరి వారు పాపము చేసినారు అని.  సముయేలు  వ అధ్యాయంలో చాలాసార్లు పాపంలో పడడం గురుంచి చెపిపయున్నారు.

ఇక్కడ రాజైన దావీదు, బత్షెబా, ఆమె భర్త యూరయా అపరిచితులు కానీ వారు ఒకరి గురించి ఒకరికి కొద్దో గొప్పో పరిచయం ఉంది. బత్షెబా, ఆమె తండ్రి అయిన ఏలీయం, రాజైన దావీదు వద్ద సేనాధిపతి.

ఊరియా దావీదు వద్ద పనిచేసే సేనాధిపతులలో గొప్ప సమరయోధులు అదుల్లాము గుహలో దావీదు తలదాచుకున్నప్పుడు కొందలు యోధులు ఆయనవద్దకు వచ్చిరి. వారిలో యోబు, అభిషాహి, ఆసాహెల్ అను సమరయోధులు కూడా ఉండిరి హెబ్రోను యందు దావీదుతో పాటూ జికెలాగ్ కలిసినాడు. ఏ రకంగా పరిచయం అయ్యారో కానీ దావీదు, ఊరియా పరిచయం అయ్యిరి ఇద్దరు చూడడానికి ఎంతో పరిచయం ఉన్న వ్యక్తుల వలె ఉంటారు.

దావీదుకు తెలుసు, తాను చేస్తున్న పని తప్పు అని చాలా సార్లు మనము తప్పు చేస్తూ, సాతాను మాటచలను వింటూ కూడా, మన తప్పు వేరే వాళ్లకి ప్రభావం చూపించదు అని నమ్ముతాము. కానీ అది మనకు ఏ రీతిగా నాశనము తెస్తుందో మనము ఎరిగి ఉండము దావీదు కేవలం తన తప్పు యొక్క పరిణామాలను ~~ఈ~~ విధంగా ఎరిగిఉన్నాడా?

## (9)

–అవాంఛిత గర్భము

–నమ్మకము గల స్నేహితుని చంపుట

– ఒక మరణించిన శిశువు

– అతని కూతురు, కుమారుడి చేత అత్యాచారం చేయబడడం(బలాత్కారింపబడడం)

– ఒక కుమారుడు, మరొక కుమారుడు, తన పట్ల తనకు నమ్మకంలేకుండా, ఇశ్రాయేలీయులను దేవుని నుండి దూరంగా నడిపించుట

ప్రశ్న : మనము ఏ రీతిగా, ఏ విధంగా , ఎలా పాపంలో పడతామో, ఆ పాపకార్యముల యొక్క పరిణామాలను భవిష్యత్తులో ఏదొక రూపాన ఎదుర్కొనడము.



ఎప్పుడైతే దావీదు బత్షెబా గర్భముదాల్చిన సంగతి ఎరిగియున్నాడో, అప్పుడే దావీదు తన తప్పు పట్ల పశ్చాత్తాపము పడవలసినది. అవిశ్వాసంతో కూడిన పాపులు చేసిన పనినే దావీదు కూడా చేసియున్నాడు. తన పాపమును గురించి దాచి ఉంచినాడు.

బత్షెబా గర్భమునకు తన భర్త అయిన ఊరియా కారణమగు లాగున, అతన్ని ఇంటికి తిరిగి పంపించివేసెను. కానీ అతను వెళ్ళుటకు తిరస్కరించెను. కాబట్టి దావీదు యుద్దములో ఊరియా ప్రాణము పోగొట్టుటకు ఆలోచన చేసి, అతన్ని యుద్ధమునకు పంపెను.

మన పాపము దాచుటయే మరొక పాపమునకు దారితీయును. దేవుని నుండి మన పాపము ఏదియు దాగి ఉండదు. మన ఆలోచనలతో మాత్రమే దాగి ఉండును. మన యందు దాగిన పాపము మనలను దేవునితో, ఇతరులతో ఆత్మీయులతో సంబందాన్ని విషయంలో చాలా మార్పు తెస్తుంది. మనము చాలాసార్లు మరచిపోతాము, దేవుడు చాలా గొప్పదేవుడని, పశ్చాత్తాప హృదయంతో పాపమును ఒప్పుకొనిన యెడల అతను క్షమించువాడని క్షమాపణ చూపించగలడని.

స్పర్జియాన్ చెప్పిన నీతి పాపము చేసిన యెడల దానిని ఎక్కడ మొదలు పెట్టామో, వెతకకుండా, మన హృదయములలో నుడి దానిని తీసివేయుటకు, పశ్చాత్తాపము కలిగి మారుమనస్సు పొంది దేవుని తట్టు తిరుగువలెను.

– నీ బలహీనతల గురించి, దేవుని నుండి దూరం చేసే లోకాశల గురించి ఒక పట్టిక తయారుచేయుము.

– ఈ రోజు నుండి పశ్చాత్తాప హృదయము కలిగి మారు మనస్సు కలిగి ఉండుటకు మా మనస్సు పొందుటకు నిరంతరం ప్రార్ధన కలిగి యుండుడి.

## (12)

ఇక్కడ ప్రశ్న ఏమనగా– నీ సొంత పాపములను నీవు ఎదుర్కొందువా, వేరే వారి పాపములను గూర్చి ఆలోచించుట కంటెను, నీ పాపముల పట్ల నీ బాధ్యతగా పశ్చాత్తాపమును కలిగియుందువా?

## (13)

–7

మెఫీలోషేతు : దేవుడు మనలను ఎలా చేరెను,

మెఫీలోషేతు జీవితం ఒక గొప్ప ఉదాహరణగా ఉండును, దేవుడు మనలను ఎలా చేరెను, ఎలా రక్షించెను. ఇందులో మనం గమనించవచ్చు దేవుని నుండి మనము దూరంగా ఉన్నామంటే, కేవలం పాపపూరితమయిన ఆలోచనలు మనము కష్టసమయముల గుండా వెళుతున్నప్పుడు, కష్టాలలో ఉన్నప్పుడు, ఎంతో

సులభంగా దేవుడుచేసిన గొప్ప మేలులను మరచిపోతాము. ఈ యొక్క కథ మనకు కనువిప్పు కలుగజేస్తుంది, దేవుడు ఎంత గొప్పగా మనలను దీవిస్తున్నాడు అని.



ప్రశ్నలు

ప్రః **1.**సమూయేలు **4:4** ప్రకారం మెఫీలోషేతు ఎవరు?

ప్ర : **2.**రాజైన సౌలు తండ్రి అయిన యోనాతాను మరణించబడినప్పుడు, మెఫీలోషేతు తన సేవకునితో కలిసి పారిపోతున్నప్పుడు ఏమయ్యింది,

ప్ర : **3.**ఇది జరిగినప్పుడు మెఫీలోషేతు వయస్సు ఎంత?

**4.** దేవుడు చేసిన వాగ్దానము ప్రకారము దావీదు రాజు అయిన పిమ్మట, మొట్టమొదటగా తన హృదయాంతరార్ధంలో వచ్చిన తలంపు ఏమి?

**5.** మెఫీబోషేతు రాజుకు మనుమడిగా, దావీదు సింహాసనానికి ముప్పుతెచ్చేవాడయను దానికి ప్రతికూలంగా దావీదు మెఫీబోషేతు కు ఏమి చేయ ఆలోచించెను.

**6.** సమూయేలు **9:8** ప్రకారం మెఫీబోషేతు అతని గురించి ఏమి అనుకొనెను? అలా ఎందుకు అనుకొనెను?

**7.** సమూయేలు **9:11** ప్రకారం దావీదు మెఫీబోషేతు గురించి ఏమి అనుకొనెను? ఎఫెషీయులు **2:1-6** ప్రకారం ఇంకనూ మనము పాపులుగా ఉండగానే దేవుడు మనలను ఎందుకు దగ్గరగా చేరెనో తెలియును.

ప్రకారం దేవుని ఏలా వివరించబడింది?

ప్రకారం దేవుడు మన కోసం ఏమి చేసాడు? ఎన్ని సార్లు మనం దాని గూర్చి ఆలోచించి ధన్యవాదాను చెయ్యాలి?

మనం ఎప్పుడైన క్షణికమైన సమస్యలు మరియు జీవితంలో జరిగే పోరాటలు సాధారణంగా ఎదుర్కొనప్పుడు మనం మర్చిపోతువుంటాము ఎవరు దేవుడు అని, అతను చేసిన మేలు మర్చి పోతువుంటాము. మెఫీబోషేతు కథ గుర్తుచేస్తుంది, మనం బలహీతలకు లోనైనప్పుడు మరియు పాపంలో వున్నప్పుడు దేవుడు ఏవిధంగా తాను మనల్ని సొంత కుమారులు, కుమార్తెలుగా చేర్చుకున్నాడో దీని ద్వారా తెలుస్తుంది మనం ఏవిధంగా దేవునికి కృతజ్ఞత కలిగి జీవించాలో ఇదే మనం దేవునికి చేసే సేవ.

**8) యాజకుడైన యెహోయాదా : (2.దిన వృత్తాంతము 22:10-12, 28:1-21) (ప్రకాష్ డి.ను.)**

యెహోయూదా మాజీ రాజైన అహజ్య సోదరిని వివాహం చేసుకున్నాడు. అంటే మాజీ రాజు యొక్క బావమరిది మరియు అల్లుడుగా ఉండేను. యెహోయాదా తనుకు తానుగా ఒక క్లిష్టమైన దానిని ఎంపిక చేసుకున్నాడు. యోవాషు ఆశ్రయం ఇవ్వడం రాజద్రోహం లేక దేశ ద్రోహం అని తెలిసినప్పటికి దేవుని యాజకుడైన అతడు దేవుని చిత్త ప్రకారం చేయడానికి తనకు తాను సమర్పించుకున్నాడు. యెహోయోదా యోవాషు ఏవరికి కనబడకుండా పెంచాలని అతనిని దేవుని మందిరము దాచపెట్టబడియుండెను. ఎవరికి తెలియకుండా అతడిని పెంచడం ఎంత ప్రమాదం అని తెలిసినప్పటికి, ఒక వేళ దొరికితే తన ప్రాణానికి మి యోవాషు

ప్రాణానికి నష్టం కలిగే  అవకాశం ఉందని తెలిసిన , రిస్కు తీసుకోవడం (2దినా.22:10-12)
నిజమైనది / సరియైనది చేయడానికి యెహోయాదా తన జీవితాన్ని పణంగా పెట్టాడు
-మనం కూడా కొన్ని సార్లు వ్యక్తిగత లాభం ఉందని తెలిసినప్పుడు ప్రమాదాలు ఎదుర్కొంటాం.

(16)

-మరి మనము సరైన ప్రమాదం ఎదుర్కొనడానికి సిద్ధపుతున్నామా?
చివరిసారిగా మీరు ఎప్పుడు దేవుని యొక్క వాకాయనికి విధేయతను చూపారు?
- చివరిసారిగా మీరు ఎప్పుడు ఎవరి పాపనైనా అదుపుచేయడానికి నీ సంబంధాని ప్రమాదంలో పెట్టారా?
- దేవుని ప్రమాణములు ఎంతో ఉన్నతమైనవని తెలిసినప్పటికి మనం రాజీపడుతున్నామా - మన ఉద్యోగాలతో, సంబంధాలతో , భవిష్యత్తులో అభద్రతా, పిల్లల భవిష్యత్తుతో
- మనం శిష్యుడిగా మారినప్పుడే నిర్ణయించుకున్నాము ఏలాంటి ప్రమాదం అయినా ఎదుర్కొంటాం అని మరి ఇప్పుడు మీకు ఏది ఆటంకంగా ఉంది?
- ఎక్కడ విఫలమైతామో అన్న భయం కారణంగా మనము ప్రమాదాలు / నష్టాలు ఎదుర్కొలేక పోతుంటాం

- భారత సైన్యంలోని ఒక సైనికుడు గోర్ఖా రైఫిల్స్ చెప్పిన మాటను/పదాలను ప్రేమిస్తున్నాను. కొన్ని లక్ష్యాలు ఎంతో విలువైనవి. అవి ప్రసిద్ధమైనవి కూడా విఫలమవుతాయి

సవాలు : ప్రమాదాలు ఎదుర్కోండి ఏదైనా సవాలు ఎదుర్కోవడానికి మిమ్మల్ని మీరు సిద్ధపరుచుకోండి మీ జీవితాన్ని సవాలు చేసే ఏదైనా సవాలుగా తీసుకుని అంటే బైబిల్ ప్రసంగించడానికి గాని ఒక కుటుంబ ఆరాధనను నడిపించడంగాని, ఇతరులతో బైబిల్ పంచుకోవడం గాని, మిషన్ టీమ్‌లో వెళ్లడంగాని, ఒక సంవత్సరం పాటు దేవునికి సేవచేస్తానని సవాలుకి నిర్ణయించుకోవడం విషయాలన్ని వాటంతటా అవి జరుగుతాయిలే అని కూర్చోకుండా ఏదైనా సమస్యలు లేదా శరతు ఎదుర్కోవడానికి సిద్ధంగా వుండాని.

**2. ఒక జట్టును నిర్మించడం (2 దినా: 23:1-15)**

యోవాషు రాజును చేయడానికి యెహోయూదాకు ఒక సరైన ప్రణాళిక కోసం ఒక జట్టు అవసరమైనది. యెహోయూదాకు ఆరు సంవత్సరాలు వ్యవధి తక్కువైనది.

- ~~ఈ~~ ఆరు సంవత్సరములు కొందరు ఎంపికైన వారికే తెలుసు బాలుడు దేవుని ఆలయాలలో ఉన్నాడని.



దుష్టురాలైన రాణిని అడ్డుకోవడానికి తనతో సాంగత్యం గా సహాయం చేస్తూ, తెర వెనుక ఆరు సంవత్సరాలుగా వున్నాడు.

- యెహూయాదా ప్రారంభం నుంచి రహస్యంగా మతాధికారులను, పట్టణ నాయకులను సరైన సమయంలో ఒక జట్టుగా ఏర్పాటు చేయాలని ఉండెను.

లేవియులు ఉత్తమయులైన వారిని యెరిగి వారి భర్తీని ముఖ్యమని యెహుయాదా గుర్తించడం గమనార్హం

- చివరగా యెహూయాదా లేవియులు జెరుసలేం లో అడుగు పెట్టినప్పుడు తన ఫతంకం యొక్క తెరను దించారు.

- ముందుగా యోహషును హాజరుపరచలేదుగాని, ప్రజలు ఓటు వేయడానికి అనుమతించారు

- వారందరితో ఒక ఒప్పందం కల్గి  ఒక నిబంధన అందరికీ సమాధాన మివ్వాలని ప్రవేశించారు.

- వారి ప్రశ్నలకు జవాబు ఏడు సంవత్సరాల బాలుడు యెహుషువా

- దేవుని  రాజ్యము ఒక జట్టుగా లేకుంటే ఎదగలేదుః

- 1కొరందీ: చెప్పినట్టు మనమందరము దేవుని జట్టులో సహచరులుగా ఉండటానికి పిలవబడితిమి

- నేను ఒక సహచరుడిగా

- లేదా నేను చూసేవాడిగా, బాటసారులను సామూహికంగా వున్నానా?

- మర నేను సిద్దంగా వున్నానా ఇతరులకు సహాయం చేయడానికి నా చేతులను మురికి చేసుకోవడానికి ఇష్టం లేదా నేను క్లిష్టమైన మరియు ప్రతికూలమైన వాడిగా వున్నానా?

దేవుని తట్టుకు పిలుపు: (2 దినా. 28:16-21)
యెహోయాదా జనులందరు యెహోవావారైయుండవలెనని జనులందరితోను రాజుతోను నిబంధన చేసెను.

- యెహోయాదాలాగా మనం కూడా తనను తాను దేవుని వైపు తిరగాలని మరియు మన కుటుంబ సభ్యులను, ప్రపంచంలోని ప్రజలు దేవుని వైపు పిలవాలని.
- మనం బాప్తిస్మము తీసుకున్నప్పుడు మనకు మనంగా దేవునితో ఒక నిబంధన చేసుకున్నాము, యేసుక్రీస్తు మన దేవుడని, యెహవాయని, మన జీవితానికి, సమయానికి, నీ తలంపులకు/ప్రతిభకు డబ్బుకు

.- ఇప్పటికి మీకు అదే విధంగా యేసుక్రీస్తూ మీ దేవుడుగా వున్నాడా, మరి నీవు ఉత్సాహంగా వున్నావా ఇతరులతో పంచుకోవడానికి

- మరి చివరిసారిగా ఎప్పుడు నేను ఇతరులకు సహాయం చేసాను ఒక యేసుక్రీస్తు శిష్యుడుగా

శరతు:

ఒక నిర్ణయం తీసుకోండి ప్రతి రోజు ఎవరితోనైన యేసుక్రీస్తుకోసం పంచుకుంటా నని.

రేకాబీయులు - యిర్మియా 35 (మార్కు పిచ్చాముత్తు)
ఇశ్రాయులకు గుణపాఠం నేర్పించడానికి దేవుడు రేకాబీయులను ఉపయోగించుకున్నాడు. యిర్మియాకు ప్రత్యక్షమై నీవు వెళ్ళి వారికి ద్రాక్షరసాన్ని

ఇవ్వమన్నాడు. (వచనం -1) అందుకు వారు మా పితరుడగు రేకాబు కుమారుడైన యెహోనాదాబు- 200 సంవత్సరాలకు పూర్వమే మీరైనను మీ సంతతి వారైనను ఎప్పుడైనను ద్రాక్షరసం త్రాగకూడదని, ఇల్లు కట్టుకొనవద్దని, విత్తనములు విత్తవద్దని, ద్రాక్షతోట వద్దని మాకాజ్ఞపించెను అనెను.

అంతట దేవుడి వాక్కు (2: 12-17) లో ఇశ్రాయేలీయులు స్పందనతో మరియు రేకాబీయులను స్పందనతో పోల్చడం

గమనింపదగినిన భేదాలను చూద్దాంః-

1. రేకాబీయులు తమ ప్రతిజ్ఞలను మోసభరితమైన మానవ నాయకులపైన పెట్టెను. కాని ఇశ్రాయేనీయులు తమ అమోఘమైన దివ్య నాయకుడిపైన ఒప్పందంలో ఉండెను.

2. యెహూనాదా వారికిని త్రాగకూడదని ఒక సారి చెప్పారు వారు అతని మాటకు లోబడిరి, కాని దేవుడు అనేకసార్లు తన ప్రజలను పాపంనుండి మారమని కాని వారు నిరాకరించారు.

3.తత్కాల సమస్యల పరిష్కారాల కోసం రేకాబీయులు విచారించారు, కాని ఇశ్రాయేలీయులు శాశ్వతమైన సమస్యలకోసం దేవుని నిరాకరించారు.

4.100 సంవత్సరాలు రేకాబీయులు విధేయతను చూపారు, కాని ఇశ్రాయేలు 100 సంవత్సరాలు దేవునికి అవిధేయతగా ఉన్నారు.

5. రేకాబీయులు బహుమతులు తీసుకునేవారుగా ఉన్నారు

యెహోనాదాబు తన కుమారులు మరియు కుమార్తెలకు ద్రాక్షరసము త్రాగకూడదని, ఇల్లు కట్టుకొనవద్దని, విత్తనములు విత్తవద్దుని, ద్రాక్షతోట నాట వద్దు అని ఆజ్ఞ ఇచ్చెను. అతని సూచనలు ఎంతో తీవ్రంగా కనిపిస్తున్నాయి. మరి మనము

వాదిస్తు వుండవచ్చు అతను సంపూర్ణముగా మాత్రము స్పషంగా కనిపిస్తుంది. అతడు దేవునికి ఎంతో భయపడే వాడిగా వున్నాడు. అతనిలో భయంకర దుర్మార్గాన్ని చూడగలము, తన కావలసిన రీతిగా తన పాపములను , అక్రమాలను సంరక్షించేందుకు న్యాయరహిత్యంగా చేస్తున్నట్లు అందువలన గంభీరమైన ప్రతిజ్ఞా కింద వాటిని వుంచున్నాడు. తమ పూర్వీకుల యొక్క స్వభావములను సంరక్షించేందుకు తన మూలల దాచుకున్నాడు . ఇశ్రాయేలు వంశాన్ని కనుగొన్న గొప్ప వ్యక్తులు, తన పూర్వీకులు డేరాలలో నివసించి ఉన్నారు . మరియు యెహూనాదాబు తన కుటుబీగులు కూడా అదేవిధంగా నివసించాలని నిర్ణయించియున్నాడు. మరి చెప్పుకోదగిన విషయం ఏమిటంటే **200** సంవత్సరాల పైగా గడిచినను అతని వారసులు తమ కుటుంబ సాంప్రదాయానికి కట్టుబడి ఉన్నారు. ఇది గమనార్హం ఒక సాంప్రదాయం ఒక తరం నుండి మరొక తరానికి ఇవ్వడం మరియు వారు దాని ప్రకారంగానే జీవించడం అన్నది ఎంతో గొప్ప. వాళ్ళు ఎంత దృఢంగా ఆ యొక్క సాంప్రదాయానికి కట్టుబడి ఉన్నారంటే యిర్మియా ఒక సారి వారికి ద్రాక్షరసము త్రాగించడానికి ప్రయత్నం చేసినప్పుడు వారు ఎంతో గట్టిగా నిరాకరించి వారి తండ్రి యెహూనాదాబు ఆజ్ఞను పాలించారు.

మేము యెహూనాదాబు కొడుకు రికాబు అయిన మా తండ్రి గారి మాటను పాటించి ఉన్నాము. మేము మా భార్యలు కొడుకులు, మా కూతుర్లు ఎవరు కూడా ద్రాక్షరసం త్రాగకుండా, ఇంటిని కట్టుకోకుండా, ద్రాక్షతోటలు నాటకుండా, గుడారాలలో నివసిస్తు మా తండ్రి అయిన యెబూనాదాబు ఆజ్ఞ ఇచ్చిన ప్రకారంగా నివసించి ఉన్నాము. (యిర్మియా **35:8-10**)

దేవుని మనుష్యులైన యుదావారికి గుణపాఠం నేర్పించడానికి యిర్మియా రెకాబీయులను ఉదాహరణగా తీసుకొన్నారే తప్ప వారిని నిరోధించుటకు కాదు. రికాబీయులు వారి యొక్క పూర్వీకులు ఆజ్ఞకు ఎంతో దృఢంగా కట్టుబడి ఉండలేక పోయారు ~~ఈ~~పాఠం నుండి మనం నేర్చుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఇదే.

ప్రశ్న: ఏ విధమైన ఆత్మీయ సాంప్రదాయాల్ని మన కుటుంబీకులకు మనం అందిస్తున్నాం? గుర్తించాల్సిన విషయం ఏమిటంటే మన దగ్గర ఏదైతే లేదో , ఏదైతే చేయలేమో వాటిని మన కుటుంబాలను ఇవ్వలేము.



**9.సారెపతు అను ఊరికి చెందిన విధవరాలు**

ప్రవక్త అయిన ఎలైజా, రాజు అయిన ఆహాబు, జెబెయేలు చెప్పినరీతిగా ఒక ప్రచారంలేని వార్తను చాటవేసెను. వారు కలిసిన మొదటి కలయికలో అతడు మరణించెననుకొనెను. దేవుడు ఎలైజా ప్రార్ధన చేసిన రీతిగా కొన్ని సంవత్సరాల వరకూ మంచుకానీ,వర్షముకానీ, పడకుండా దేవుడు ఆపెను.

మొదటి రాజులు **17:7-24**

కొంతకాలముగా వర్షాలు లేక ఎండిపోయిన నీటి గల ఊరిలో ఒక వధవరాలు అతి కష్టంగా బ్రతుకుచున్నది.

రాజులు **47:7-9**

- దేవుడు అద్భుత రీతిగా మన అక్కరలను, అవసరతలను తీరుస్తాడు

- దేవుడు ఎలైజాకు సూచించాడు, తన అవసరతలన్ని కూడూ ఒక విధవరాలు తీరుస్తుందని

- దేవుడు తన పనిని పూర్తిచేయుటుకు ఎవరినైనా వాడుకుంటారు

- నీవు నమ్ముతున్నావా, దేవుని చిత్తం నీ ద్వారా నెరవేరుటకు, దేవుడు నిన్ను ఎన్నుకున్నాడు అని?

- దేవుడు మన అవసరతయందు అక్కరలయందు, ఎందుకూ పనికి రాని వస్తువును కానీ, ఎవరినైనా కానీ గొప్పరీతిగా వాడుకుంటారు అని?

రాజులు 17:10-14

- విధవరాలుకు దేనిపట్ల కూడా ఆశ లేదు.

- తన బాధల్లా చివరిగా వంట చేసి, ఆహారం సిద్దం చేసి , మరణించాలి అని

- దేవుడు ఎలైజాను చూసుకొనవలసిందిగా, ఆ విధవరాలిని పంపించారు.



ఎవరైతే ఆమెను తన చివరిగా తీసుకుంటున్న ఆహారాన్ని పంచమని, చెప్పారో అతనే ఆమెకు ఆమె కుమారునికి రక్షకుడయ్యాడు

- ఎవరయితే ఆమెకు భారంగా బరువులా అనిపించారో అతనే ఆమె బారాన్ని అంతా తీసివేసాడు.

- ఆమె, ఆమె కుమారుడు తగ్గుదల కలిగి, దీనమనస్సు గలవారయిరి కాబట్టి వారి దీవించబడిన వారాయెను.

- ఆమె ఆశీర్వదించబడినదాయెను ఎందుకనగా చాలా కష్టతరమయిన స్థితిలో కూడా ఆమె దీనమనస్సులో, తగ్గింపు గల మనస్సుతో ఉన్నదానిని పంచెను.

- మనము కూడా అటువంటి కష్టపరిస్థితులలో దేవుని మాట వినుటకు అంగీకరిస్తామా?

మన నిరర్గళంగా ఉన్న కొద్దిపాటిలో కూడా, దేవునికి ఇవ్వడానికి ముందుకు వస్తున్నామా? దేవుడు మన అక్కరలన్న తీరుస్తున్నప్పుడు.

**1వ రాజులు 17 -15-16**

ఆ విధవరాలు ఎప్పుడయితే తనకు ఉన్న కొద్దిపాటిలో కూడా, లేదనకుండా తగ్గింపు, దీనమనస్సు కలిగిన స్వభావంతో దేవుని మాటను ఒప్పందం కలిగిఉందో దేవుడు ఆమెకు, ఆమె కుటుంబానకి రోజూ కావలసిన అవసరతలన్నీ తీర్చగలగాడు.

- దేవుడు మనకు గల పెద్ద సంపద మనకు అవసరతగల సమయంలో మన అక్కరలు అన్నీ ఎరిగి, ఎవరో తెలియని వ్యక్తుల ద్వారా , చాలా అద్భుతరీతిగా మన కొరకు సర్ధిపెడతారు దేవుడు ఎన్నడూ వదిలి పెట్టడు.

**(21)**

**1వ రోజులు 17ః17-24**

- మనము మన సంతానాన్ని ఎంతగానో ప్రేమిస్తాము . ఎవరు కూడా తమ పిల్లలకు చెడు జరగాలని ఊహించరు, ఆలోచించరు.

- మనం ఎప్పుడూ మన పిల్లలకి అన్న గొప్పరీతిగా సమకూర్చాలని ఆలోచిస్తాము. గొప్పరీతిగా బట్టలు, గొప్పరీతిగా చదువు, మొదలగునవి.

– గొప్ప కరువుకాట కాల పరిస్థితులలో ఆ విధవరాలు కుమారుడు, అనారోగ్యంతో చాలా బాధపడుతున్నాడు.

– ఎంత విచారాకామయిన పరిస్థితి? ఎంత హృదయవిచారకరమయిన సంఘటన?

– మనము బాధలతో కృంగిపోయినప్పుడు, మనం ఎలా ప్రతిస్పందిస్తాం?

– మనము దేవుని నిందిస్తామా? మన చుట్టూ ఉన్న ప్రజలను నిందిస్తామా? లేదా విధవరాలు వలె ప్రవర్తిస్తామా?

– ఆ విధవరాలు తన జీవితాన్ని పాపాలను, తను చేస్తున్న కార్యాలను గురించి ఆలోచించసాగింది.

– దేవుడు ఆమె కుమారున్ని తిరిగి ఆమెకు ఇచ్చివేసెను. దీని ద్వారా మనకు తెలియాల్సింది మన జీవితంలో ఉన్న ప్రతీ ఒక్కటి పట్ల కూడా దేవుడు ఇచ్చాడు, దేవుడు తనకు కావలసిన సమయంలో తిరిగి తీసివేసుకుటాడు.

– మనము కేవలం యోబు వంటి హృదయాన్ని కలిగి ఉండాలి. దేవుడు ఇచ్చెను. దేవుడు తిరిగి తీసుకొనెను. దేవుని యొక్క గొప్ప నామానికి మహిమ కలుగును గాక ఆమెనే (యోబు 1:210)

సవాలుః నీకు ఈ సమయంలో ఏదయితే చాలా కష్టతరంగా అనిపిస్తుందో, దానిని గూర్చి దేవుని ప్రార్ధించు అది కష్టతరమయినా దేవుడు చాలా సులభతరం చేస్తాడు.

**10. ఒబేద్యా**

**రాజులు 18:1-16**

ఒబేద్యా, ఒక సాధారణమయిన మనిషి, అసాధారణమయిన రీతిగా ధైర్యం చూపించాడు. సమరయ దేశం చాలా కష్టతరమయిన కరువులో అల్లాడుతుంది. కొన్ని సంవత్సరాలుగా వర్షాలులేక కరువు తాండవించింది. దేవుడు చివరగా వారి యందు దయ ఉంచి, వర్షాలు పంపుటకు సిద్ధమాయెను.

ఆ హాబు ఒక వక్రబుద్ధిగల సమరయ రాజు. కానీ దేవుని యందు విశ్వాసం ఉంచిన ఓబెద్యాను నమ్మాడు. అతన్ని తన రాజమందిరంలో ఒక నాయకునిగా పెట్టుకున్నాడు. ఒబెద్యా అనగా అర్థం దైవసేవకుడు అని మనము ఒబేద్యాను దేవుని పట్ల భయభక్తులు గల వాడిగా చూడవచ్చు. ఎంతో ధైర్యంతో కనబడతాడు.

రాజమందిరంలో సేవకుల పనులలో రాణిగారి మాటకు ప్రతికూలంగా ప్రవర్తించడం అనేది చాలా అసాధారణమయిన, అసంభవమయిన విషయం అటువంటి పనులవల్ల సమస్యలలో పడే అవకాశం ఎక్కువ, చివరగా మరణం కూడా సంభవించవచ్చు. ఒబేద్యా వందమంది ప్రవక్తలను, రణిగారి వక్రబుద్ధి గల చెడు ఆలోచనల నుంచి దూరంగా కాపాడినాడు. ఒబేద్యా వారిని కేవలం వారిని దూరంగా

తీసుకెళ్ళి దాచిపెట్టడమే గాక, వారికి కావలసిన ఆహారం, నీటి వసతులను సమకూర్చాడు. అది అతని దయార్ధ హృదయాన్ని చూపుతుంది.

నీకు దేవుని పట్ల భయం ఉన్నప్పుడు, దేవుని బిడ్డలు దేవుడి వాక్యం పట్ల తగ్గింపు కలిగి నమ్మకం కలిగి ఉండాలి.

## 10. ఓబద్యా (క్రిస్టీ వర్ఘీస్)

1. రాజులు 18:1-16 - ఓబద్యా - ఒక సాధారణమైన మనిషి. ఆయన అదనపు అసాధారణమైన ధైర్యాన్ని చూపించాడు.

సమరయ దేశం మూడున్నర సంవత్సరాల పాటు తీవ్రమైన, దీర్ఘకాల కరువు గుండా వెళ్తున్నది. దేవుడు కృప కలిగి వర్షాన్ని పంపాలనుకున్నారు. సమరయలోని ఆహాబు చెడ్డరాజు, అయినప్పటికీ దేవునికి భయపడే ఓబద్యాను నమ్మి ఉన్నారు. బబద్యా రాజభవనంలో నిర్వాహకుడుగా పని చేస్తున్నారు. ఓబద్యా అనగా ''దేవుని గురించి పని చేసేవారు''.

( V.3.4) ఇక్కడ మనకు అర్ధమవ్వాల్సిన విషయం ఏమిటంటే ఆయన నిజమైన దేవుని పనివాడుగా ఉన్నారు. ఆయన ఎంతో ధైర్యవంతుడు మరియు దేవుని పట్ల భయభక్తులు కలిగిన వాడై ఉన్నారు.

- రాజభవనంలో పనిచేస్తూ రాణిగారికి విరుద్ధంగా వెళ్ళడం అన్నది సాధారణమైన విషయం కాదు. ఇలాంటి పని చేయడం ద్వారా ఆయనకు ఎన్నో కష్టాలు రావచ్చు, ఇంకా మరణశిక్ష కూడా విధించవచ్చు. అయినప్పటికీ ఓబద్యా అదనపు అసాధారణమైన ధైర్యాన్ని చూపించాడు. ఆయన రాణి జెబెల్ దగ్గర ఉన్న వందమంది ప్రవక్తల్ని రక్షించడానికి చాలా ధైర్యం చూపించాడు. ఎందువల్ల అంటే వారు రాణి దగ్గర చాలా కష్టాలకు గురి అవుతున్నారు. వారిని ఆయన దాచి

ఉంచడమే కాకుండా వారికి కావాల్సిన అహారాన్ని కూడా అందించారు. ఇది ఎంతో దయతో కూడిన పని.

– మనము దేవుని చేత, మనుషుల చేత నమ్మబడతాము. ఎప్పుడైతే దేవునికి భయపడతామో.

( V.5.6) ఆహాబు ఆయనను ఎంతగానో నమ్మి ఉన్నారు గనుక, ఆ కష్ట సమయంలో పశువుల మందకు గడ్డి తీసుకొని రావడానికి బబద్యాను పంపారు. ఎందుకంటే ఆ పని జరిగించడానికి, ఆయనపై ఉన్న నమ్మకాన్ని బట్టి.

( V.8-116) ఎలైజా కూడా ఆహాబునకు తనకు ఓబద్యాను మధ్యవర్తిగా ఉపయోగించుకున్నారు ఎందుకంటే ఆయన తనను ఎంతగానో నమ్మి ఉన్నారు.

ఓబద్యా తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ప్రవక్తల్ని కాపాడాడు. దీని ప్రకారంగా చూసుకుంటే ఓబద్యా ధైర్యవంతుడా? అయితే ఎలైజాతో మాట్లాడినప్పుడు ఆయన ధైర్యవంతుడుగా అనిపించలేదు. (I-రాజులు 18:9) ఆయన దేవుని పట్ల భయభక్తులు కలిగి ఉన్నాడు. కావున అంతపెద్ద ప్రమాదాన్ని ఎదుర్కోగలిగాడు.

- మీరు మనుషుల కంటే ఎక్కువగా దేవునికి భయపడతారా? దేవునిపై భయభక్తులు కలిగి ఎప్పుడైనా మీ జీవింతలో సత్యానికి నిలకడగా నిల్చున్నారు?
- మీ యొక్క అధికారి మీకు ప్రత్యేక స్థానం ఇచ్చినప్పుడు ఏవిధంగా పని చేస్తారు?
- మీరు గొప్ప పనులు చేసినప్పుడు మిమ్మల్ని గుర్తించకపోతే ఎలా అనిపిస్తుంది?
- మీరు నమ్ముతారా! బబద్యాకు పరలోక రాజ్యంలో గొప్ప స్థానం ఉందని, ఎందుకంటే ఆయన దేవుని పట్ల భయభక్తులు కలిగి ఉన్నవాడు.

బైబుల్‌లో ఉన్న వ్యక్తుల్లో అందరికి ఒకే రకమైన పోలిక ఉంది. అదేమిటంటే దేవుని పట్ల భయభక్తులు కలిగి ఉండటం. దేవునిపై భయభక్తులు కలిగి ఉన్నారు. కాబట్టి వారి జీవితాల్లో గొప్ప పనులు చేయగలిగారు.

**Application: (అనుచరణ) (మార్చుకొనుట) (పాటించడం):**

మీరు మనుష్యుల కంటే దేవునిపై భయభక్తులు కలిగి ఉన్నారు కనుక ఈరోజు మీరు ఏదైనా కొత్తగా చేయడానికి నిర్ణయం తీసుకోవచ్చు. ఉదాహరణకు మీరు ఎవరికైతే భయపడతారో లేదా మీకు ఎవరైతే ఇష్టం లేదో వారితో మీ విశ్వాసాన్ని పంచుకోవడం

– ''దేవునిపై భయభక్తులు'' లేదా ''దేవినపై భయభక్తులు కలిగి ఉన్న మనుషులు'' అన్న అంశాలపై బైబుల్ పఠనం చేయడం.

**Optional: పోల్చండి**

మీరు గమనించవచ్చు బబద్యాను ఇంకా ఇతరులు ఎవరైతే దేవుని పట్ల భయభక్తులు కలిగి ఉన్నారో, (దానియేలు, దావీదు, శిప్రా మరియు పువా వంటి వారు) (నిర్గమకాండము 1:15-17).

## 11. మీకాయా I. రాజులు 22:1-28 (సాజి అలెక్స్)

ఇశ్రాయేలు రాజైన ఆహాబు, యూదా రాజైన యెహోషుపాతు రాజకీయ పరమైన కారణాల వల్ల కలుసుకొన్నారు. వాళ్ళు రాజైన ఆరాముపై దండెత్తి రామోత్గిలాదును సొంతం చేసుకోవాలనుకున్నారు. ఆహాబు యెహోషుపాతును

సహాయం అడిగారు కాని యెహోషపాతు యెహోవా దగ్గర విచారణ చేయుదము రండని ఇశ్రాయేలు రాజుతో అనెను.

- అందువల్ల 400 మంది ఆహాబు ప్రవక్తలు, మీకాయా దేవుని ప్రవక్త ఇక్కడ కనిపిస్తున్నారు. మీకాయా గురించి ఆహాబు ఈ విధంగా అన్నారు.

I. రాజులు 22:8 - అందుకు ఇశ్రాయేలు రాజు, ఇమ్లా కుమారుడైన మీకాయా అను ఒకడున్నాడు. అతని ద్వారా మనము యెహోవా యొద్ద విచారణ చేయవచ్చు కానీ అతడు నన్ను గూర్చి మేలు ప్రకటింపక కీడే ప్రకటించును. ఇక్కడ మనం చూడవచ్చును మీకాయా దేవుని ప్రవక్త మరియు 400 మంది అబద్ధపు ప్రవక్తలు. ఇశ్రాయేలు రాజు, యూదారాజు తెలుసుకోవాలనుకున్న దేమిటంటే, మరి వారు ఆరాము రాజుపై యుద్ధంలో విజయం పొందగలరా లేదా అని. రాజు వినాలనుకున్న మాటను 400 మంది ప్రవక్తలు చెప్పగా, మీకాయా మాత్రం యెహోవాకు కావలసింది చెప్పాడు. ఆయన నిజం తట్టు నిల్చున్నాడు. అబద్ధం చెప్పి తను ప్రమాదం నుంచి తప్పించుకోగలడు. నిజం చెప్పినందువల్ల మీకాయాను సిద్కియా ( Zedekiah) తో చెంప దెబ్బ కొట్టించారు. ఆయనను బందీ గృహములో ఉంచినప్పటికీ ఆయన యెహోవా భక్తుని వలె ఉన్నారే తప్ప మరి ఎవరిని ఘనపరచలేదు.

- మీరు మీ ఇంట్లో, పనిచేసే చోట దేవుని యొక్క భక్తులై ఉన్నారా?

దేవుడు ఏదైతే మాట్లాడమంటారో అదే మాట్లాడతారా మీరు? ఆహాబు మీకాయాను ఇష్టపడలేదు. ఎందుకంటే తను ఏదైతే కోరుకున్నారో ఆ విషయం చెప్పలేదు కాబట్టి. మీరెప్పుడైనా నిజం చెప్పినప్పుడు ఇతరుల చేత

ద్వేషింపపడడం మీకు ఇష్టమేనా? ఎలాంటి వ్యక్తుల్ని మీరు ఇష్టపడతారు? మరి నిజం మాట్లాడే వాళ్ళనా లేదంటే మీకు ఇష్టమైంది మాట్లాడేవాళ్ళనా? మీకాయా ప్రవక్తలో మీకు నచ్చిందేమిటి? నిజం చెప్పడానికి ఎలాంటి వెల మీరు కడుతున్నారు? ఆ వెల చెల్లునా? గొడవలతో కూడిన అభిప్రాయాల్ని ఏ విధంగా ఎన్నుకుంటారు? మిమ్మల్ని మీరు కాపాడుకోవాలనుకుంటారా లేదా ప్రమాదాన్ని ఎదురిస్తారా? మీరు ఒక్కరే అయినప్పటికీ నిజం గురించి నిలకడగా ఉంటారా?

**<u>అనుచరణః</u>** ఒక పట్టిక తయారు చేసుకోండి. ఏ విషయాల్లో అయితే మీరు నిజం చెప్పి నిజాయితీగా ఉండాలనుకుంటున్నారో. ప్రార్థన చేసి ధైర్యాన్ని తెచ్చుకోండి మీకాయా వలె దేవుని గురించి నిలబడడానికి.

- ఎవరైతే నిజం మాట్లాడతారో వాళ్ళతో సమయం గడిపి, వారి అభిప్రాయాల్ని తెలుసుకోండి.

ఆరాము కూడా దేవుడయిన యెహోవాకు బహుశా ప్రార్థిస్తూ ఉండవచ్చు. ఎందుకంటే అతను నామాను ద్వారా విజయాన్ని గెలిచి, దేవుడిని తెలుసుకొని ఉన్నాడు.

చాలాసార్లు సమరయుడయిన ప్రవక్త గురించి బాలిక, తన యజమాని అయిన నామానుతో మాటలాడింది. చాలా సార్లు వివరించిన పిదప, తన యజమాని అయిన నామాను ఆమె చెప్పింది విన్నాడు.

చరిత్ర చెప్తుంది నామాను ఇశ్రాయేలీయులలో రాజైన ఆహాబును యుద్ధంలో విల్లుతో బాణం విసిరి చంపెను అని. ఆ విధంగా ఇశ్రాయేలీయుల దేశమంతా నామానుకు వ్యతిరేకంగా తయారయ్యింది. అందుకు నామాను చాలా ధైర్యంగా సిరియా రాజైన తన రాజుయొక్క అనుమతితో, యుద్ధంలో యెహోరామునకు వ్యతిరేకంగా పోరాడవలసి వచ్చింది ఆయన చేసి చూపించాడు. ఎందుకంటే, మన దేవుడిపైన యెహోవా ఇచ్చిన బలము వలన, ఆ సేవకురాలు దేవుని గురించి నిరంతరంగా చెప్పిన మాటల వలన.

మన సమస్య ఎంత పెద్దది అయినా! మన దేవుడు అన్నింటికంటే గొప్పవాడు. ఈ విషయాన్ని నీవు నమ్ముతున్నావా!

ఆ బాలిక అసాధారణమైన విషయం పట్ల విశ్వాసంలో నమ్మిక కలిగి ఉంది. ఆమె సపర్యలు చేసే ఒక బాలిక, బానిసగా ఉంటూ కూడా, తన యజమాని పట్ల నమ్మకం కలిగి ఉంది, శత్రుదేశపు రాజుతో మాట్లాడి, యుద్ధమందు గెలుస్తాడని మనచుట్టూ చాలామంది యేసు ప్రభువుని తెలియని వాళ్ళు, తెలిసి కూడా ఎరుగని వారు ఉంటున్నారు. వారి మధ్యలో మనం జీవిస్తున్నాము. మనం వారి జీవితాలలో చాలా సమస్యలు ఎదుర్కొనడం చూస్తూ ఉంటాము. మనం అటువంటి వారిని చూసి వదిలేస్తామా,

నిస్సహాయ స్థితిలో వదిలేస్తామా? లేదా ఆ బాలిక చేసిన విధంగా మనమూ చేస్తామా! వారిని ప్రోత్సహపరుద్దాం ''యేసు ప్రభువును నమ్ము'' అని.

మనము ఎరిగియున్నాము రాజు నుండి ఎదురైన సమస్యల ద్వారా, ఎలీషా స్వస్థత పరిచిన విధానం ద్వారా నామాను చాలా నిరుత్సాహ పడ్డాడు అని. కాని తన సైనికులు చెప్పిన మాట విని, నమ్మి స్వస్థపరచబడ్డాడు. నామాను ఇశ్రాయేలీయుల దేవుడిని నమ్మి విజయం సాధించాడు.

ఈ యొక్క విజయం అసంపూర్ణమవుతుంది, ఒకవేళ మనము ఆ బాలిక తెర వెనుక చూపిన ఆసక్తి, విశ్వాసం, నమ్మకం గురించి మాటలాడకపోతే.

అనుసరణః

మనము అందరం నమ్మిక ఉంచుదాం మన దేవుడు, ఎంత పెద్ద సమస్య అయినా, ప్రార్థించినప్పుడు సమస్యలకు సమాధానం కలుగజేస్తాడు అని.

మన సహవాసంలో, మన తోటివారితో పంచుకుందాం ''యేసు ప్రభువుని ఎరగమని, ప్రయత్నించమని'' మనలను దేవుడు వారి జీవితంలో గొప్పరీతిగా వాడుకుంటాడేమో!

## 12. నామాను సేవకురాలు

మనకు నామాను బాగా సుపరిచితుడు. ఆరాము రాజ్యంలో అతను సేనాధిపతిగా పనిచేసేవాడు. అతడు తన నాయకుని దృష్టిలో మంచి ప్రవర్తన కలిగి, గొప్ప పేరు గలవాడు. ఎందుకంటే దేవుడి అతని ద్వారా తన రాజు అయిన ఆరాముకు విజయం కలిగించెను. అతను చాలా శక్తిగల ధైర్యము గల సేవకుడు. కానీ ఇక్కడ ఒక సమస్య ఉంది నామాను కుష్ఠరోగి.

.

ఇశ్రాయేలీయుల నుండి ఒక బాలిక, నామాను భార్యకు సపర్యలు చేస్తుండేది. ఈ బాలికకు సంబంధించి ఒక అసాధారణమైన గొప్ప విషయం ఉంది. ఆమె చాలా క్లిష్ట పరిస్థితుల గూండా, కష్టాల గుండా వెళ్ళినప్పటికీ దేవుడి పట్ల విశ్వాసం మాత్రం చెక్కుచెదరలేదు. చాలా మంది కష్టాలు రాగానే దేవుడిని ఆరాధించడం మానేసారు. కానీ చాలా పెద్ద సమస్యలలో కూడా తను ప్రార్థన ద్వారా దేవుని ద్వారా గెలుచుకుంది.

మనము కూడా చాలాసార్లు చాలా సమస్యలు ఎదుర్కొంటాము. చాలాసార్లు మన సమస్యలకు మనమే కారణం అవుతాము. మనం ఈ బాలిక నుండి చాలా నేర్చుకోవచ్చు. ఒక బానిసగా సపర్యలు చేసే బాలిక మనము ఇంకా ఇతరులు చేసే సమస్యలకు ఒక సమాధాన మధ్యవర్తిగా ఎలా కారణమయ్యింది.

మనకు తెలుసు ఇశ్రాయేలీయుల దేవుడి పట్ల నామానుకు విశ్వాసం ఉంది. ఒక సిరియా రాజు అయిన ఆరాముకు, దేవుడు నామాను ద్వారా ఎంత గొప్ప విజయాన్ని ఇచ్చాడో మనకు తెలుసు.

దానికి మరొక కారణం ఆ సేవకురాలు అయిన బాలిక, నిరంతరంగా దేవుడిని యెహోవా గురించి, నామానుకు, నామాను భార్యకు వివరిస్తూ మాట్లాడుతూనే ఉంది.

## 14. బారూకు

**యిర్మీయా!36: 1-32**

బారూకు యిర్మీయాకు చాలా దగ్గరి స్నేహితుడు మరియు యూదా దేశంలో చాలా సంవత్సరాల దేవుని వాక్యాన్ని ప్రచురణలో యిర్మీయాకు సహవాసిగా, తోడుగా ఉన్నాడు. వారు ఇరువురూ బాబిలోనీయుల ద్వారా యెరుషలేము 607 బి.సి. ఎదుర్కొన్న నాశనమును చూసారు. అందుకొరకు యిర్మీయా అతను చూసిన వాటికి, ఎదురు ఉన్న వారికి, అన్యాయానికి సాక్ష్యమిచ్చెను గనుక అతను బారూకు సహాయంతో సాక్ష్యమిచ్చెను గనుక అతను ఆ దేశములోకి రాకుండా అనుమతించబడలేదు. కారాగారము పొందెను. బారూకు యిర్మీయా ఇచ్చిన అన్ని సూచనలను పాటించెను. అతను యిర్మీయా చెప్పిన విధంగా ఒక ప్రతి మీద వాక్యాలన్నీ రాసెను. యిర్మీయా సహవాసంలో ఉన్నందున బారూకు చాలా కష్టసమయాలను ఎదుర్కొన్నాడు. యిర్మీయా చెప్పిన వాక్యాలు ఏమనగా, దేవుడు తీర్చబోతున్న న్యాయతీర్పుకు సంబంధించినవి. అక్కడి రాజు దేవుడికి వ్యతిరేకి. కాబట్టి కారావాసంలో ఉన్న యిర్మీయా చెప్పిన మాటలు ఆలయంలోకి వెళ్ళి గుంపుతో చెప్పడం బారూకుకు చాలా కష్టతరమైన పనిగా ఉంది.

నీవు దేవుని రాజ్యము కొరకు ఆసక్తిగా ముందుకెళ్ళి చేసిన పనులను గురించి ఆలోచించుము?

ఆఖరిసారి నీవు ఒక సవాలుగా ఎదుర్కొన్న సమయం ఏది? దేవుని యొక్క ప్రచురణ చేయుటకు ఇరవై ఏడవ (27) వాక్యంలో చూడవచ్చు రాజు ఆ వాక్య ప్రతిని తీసుకొని కాల్చివేసెను. 32వ వాక్యంలో మనం చూడవచ్చు యిర్మీయా బారూకును అడుగుతాడు, రాజుకు వ్యతిరేకంగా, దేవుడి పట్ల విశ్వాసం కలిగిన ప్రవక్తలను గురించి మరొక ప్రతిలో రాయమని.

బారూకు విశ్వాసం గల, నమ్మకం గల స్నేహితుడిగా మనం చూడవచ్చు. బారూకు రాబోతున్న ప్రమాద పరిణామాలను ఎరిగి కూడా, దేవుని వాక్య ప్రచురణను, వాక్యమును బోధించుట ఆపలేదు.

యిర్మీయాకు బారూకు వలె స్నేహితుడు ఉన్నట్టు, నీ జీవితంలో ఎవరైనా నమ్మదగిన, విశ్వాసం గల స్నేహితుడు ఉన్నారా!

దేవుని వాక్య ప్రచురణ చేయడం నీ జీవితంలో ఎంత ప్రాధాన్యమైన విషయం? ఎదుటి వారి స్పందన నీకు అనుకూలంగా లేకపోయినా, దేవుని వాక్యాన్ని ప్రాచుర్యం చేయడంలో నీవు ముందుంటున్నావా?

**<u>సవాలు:</u>** ~~ఈ~~ వారంలో అయినా దేవుని వాక్యాన్ని పంచండి. కొన్ని ముఖ్యమైన దేవుని వాక్యాలను రాసి, ఇతరులతో పంచండి. వారి స్పందన అనుకూలంగా ఉన్నా లేకపోయినా, వాక్య ప్రచురణ చేయడం ఆపకు.

మీ పరిచర్యలో దేవుని పరిచర్య పట్ల ఆసక్తి ఉన్న వారికోసం ప్రార్థించండి. వారి వద్దకు వెళ్ళి మీరు వారికి ఏ విధంగా సహాయపడగలరో చెప్పండి.

## 15. ఎబెద్మెలెకు – దేవుని విడుదల

యిర్మియా 38: 1-3 (జాన్సన్ ఆరోక్యనాథన్)

యిర్మియా ఒకే ఒక ప్రవక్త యెరుషలేము నాశనమౌతుందని ప్రవచించెను. శాంతి సమాధానాల గురించి బోధించే బోధకులకు ఇతని బోధలు ఎంతో విభేధించాయి. ప్రజల్లోకి వాక్యం సరిగ్గా వెళ్ళలేదు. కావున యిర్మియాను కారాగారంలో దింపిరి, అందుకు నీకు లేని బురద మాత్రమే ఉంది. (38.6) వెన్నెముక లేని రాజైన సిద్కెయా (38: 4,6,9). అతను ఏమి చేయగలడంటే కనికరం కోసం ఏడ్వడం తప్ప. దేవుడు రక్షించకుంటే, ఆ అడుసులో అధిక కాలం బ్రతికి ఉండలేడు (కీర్తనలు 102: 19-20)

దేవుడు కొన్ని అసాధారణ మార్గాలు వనరులతో తన ప్రజలను రక్షిస్తారు. ఆయన చిత్తాన్ని నెరవేర్చడానికి అన్ని మూలలో ఆయన ద్వారా ఎన్నుకోబడిన ప్రజలు ఉన్నారు. ఎబెద్మెలకు (అనగా రాజు గారి సేవకుడు) ఐతియోపీయుడైన రాజమందిరంలో ఉండే ఒక నపుంసకుడు, యిర్మియాను కారాగాలంలో పెట్టెను అని విన్నప్పుడు, రాజు మందిరానికి వెళ్ళి, యిర్మీయా పక్షాన వాదించెను. అతను వెళ్ళి రాజు అనుమతి పొంది పాతవై చిరిగి చీరాకులైన బట్టలతో అతనిని బురద ఉండి 30 మంది సహాయంతో కాపాడెను.

- సాహసవంతులైన ఎబెద్మెలెకు – యిర్మీయా లాంటి వాళ్ళు ధైర్యంగా మాటలాడుటకు ఏది ప్రోత్సహిస్తుంది?
- ఆ బురద చెరసాలలో శారీరక, ఆధ్యాత్మికంగా ఎలాంటి పరిస్థితిలో యిర్మీయా ఉన్నాడు. మనం ఉన్న ఆధ్యాత్మ గంటలో అతనితో పోల్చుకోగలము? ఎలాంటి ఆలోచనల గుండా నీవు వెళ్తావు? కీర్తనలు 37:7
- అది అపాయమని తెలిసినప్పటికీ నిజం కోసం నిలబడతామా?
- ఎబెద్మెలెకు అనేక సాకులు ఇచ్చి ఉండవచ్చు కాని ఇవ్వలేదు ఎందుకు?

- దేవునిని అతని ప్రజలకు సేవ చేయకుండా ఉండుటకు మనం ఎలాంటి సాకులు చెప్తు ఉంటాము?
- తనకు మించి వెళ్ళి యిర్మీయాకు సహాయం చేయుటకు ఎబెద్మెలెకు ఏది ప్రేరేపించినది?
- వేరే వారి కోసం నీవు అధికంగా శ్రమించావా? ఎందుకు అలా చేసావు?
- యిర్మీయా శ్రమలు నొందుట మనం చూసాం? శ్రమల ఉద్దేశ్యం ఏమిటి? ఈ మధ్య కాలంలో శ్రమల గుండా వెళ్ళావా? ఎలాంటి పాఠాలు నేర్చుకున్నావు?

ఎబెద్మెలెకు లాంటి వారిని సేవలకు ఉపయోగించడం ద్వారా దేవుడు హర్షిస్తాడు. సమాజంలో వారు ఎవరూ కారు, ప్రపంచం అంతం వారిని పనికిరాని వారిగా చూస్తాడు, అందరిద్వారా తిరస్కరింపబడతాడు, ఏది ఏమైనప్పటికీ, దేవుడు వారిని గొప్ప నిధిగా చూస్తాడు. దేవుని వాక్యాన్ని బోధిస్తూ వాక్యం ఫలించేలా చేసే ఒక ప్రవక్తను రక్షించడానికి దేవుడు, అతనిని వాడుకున్నారు.

ఈ రోజు నీ పరిస్థితి ఎలా ఉంది? నీకు ఎలాంటి ప్రాముఖ్యత లేదు, చిన్నతనంగా, అభద్రతలో, తిరస్కరించబడిన లేక పనికిరాని వాడను? 1 కొరంథీ 1:27. ఆయన నన్ను బలంగా ఉపయోగించుకుంటారు అని నమ్ముతున్నావా?

నీ చుట్టు ప్రక్కల ఉన్న వాళ్ళు ఎలాంటి సేవ చేయనప్పటికీ నీవు దేవుని కార్యాలు చేయడానికి ప్రేరేపించబడియున్నావా? ఒకవేళ సరే అయితే ఏ విషయాలు మిమ్ములను ప్రభావం చేస్తాయి?

**యిర్మీయా 39: 15-18** దేవుడు అబెద్మెలెకు ప్రతిఫలం ఇచ్చెను.

యిర్మీయా 39:15-18, దేవుడు మనలను ఎన్నటికి మరచిపోరు (యెషయ 49:15)

- ఎబెద్మెలెకు కలిగిన విశ్వాసాన్ని బట్టి అతనికి యిర్మీయా ద్వారా ఇవ్వబడిన ఐదు వాగ్దానాలు ఏవి?

<u>**సవాలు:-**</u> అనేక మంది వారితోపాటు కొంతమంది శిష్యులు కూడా ఆధ్యాత్మిక గుంటలో ఉన్నారు, మనోధైర్యం కోల్పోయి, నిరీక్షణ లేని మరియు ఒంటరితనంలో, ఈ వారంలో ఆధ్యాత్మిక గుంటలో ఉన్న ఒకరిని చేరుకోడానికి సహాయం చేయమని దేవుణ్ని ప్రార్థిద్దాం.

## 16. అన్నా (మోనికా నరోన్న)

<u>**చదువుడి – లూకా 2:36-38**</u>

**1.** ఆమె వయస్సు **84** సంవత్సరాలు అయినప్పటికీ, ఆమె దేవాలయాన్ని విడిచిపెట్టలేదు. దేవుడిని ఆరాధిస్తూ, రాత్రింబగళ్ళు ప్రార్ధనతో ఉపవాసాలతో సమయం గడిపెను.

దీని అర్థం ప్రతి సందర్భంలో అందుబాటులో ఉంటూ, ఆమె దేవునికి మొదటిస్థానం ఇస్తూ దేవున్ని ఆరాధించెను.

నీ గురించి ఏమిటి? దేవునికి అతని సంఘానికి ఎంత సమయం నీవు ఇస్తావు.

అంటే ఏదో నేను సాధించాను అనే స్థాయికి మీరు వెళ్ళారు అని అనుకుంటున్నారు? ఇదే సమయం నేను విశ్రాంతి తీసుకోవాలి, వచ్చే తరాల వారు దేవుని కార్యాలు కొనసాగిస్తారు. నేను వెనుక ఉంటాను అని అనుకుంటున్నారా?

**2.** అన్నా మెస్సయాను గుర్తించి గ్రహించెను. ఇతర భోధకులు వారి వ్యాపారాలలో ఉండగా, వారు నియమాలు, ఆచారాలు తయారు చేస్తూ ఉండగా (మత్తయ 15:9)

మీరు అంత సమయం లేకుండా మెస్సయాను ఆయన పిలుపును కోల్పోయే వారిగా ఉన్నారా?

దేవుడు నీతో మాట్లాడే మాటలు వినుటకు నీవు సిద్దంగా ఉన్నావా?

**3.** అన్నా అందరితో క్రీస్తు గురించి మాట్లాడెను.

**క్రీస్తు గురించి నీవు ఎవరితో మాట్లాడుతు ఉన్నావు?**

**అన్వయించవలసిన**

1) ~~ఈ~~ రోజు మీకు కలిసే ప్రతి ఒక్కరితో యేసు గురించి మాట్లాడుము.

2) మీ సంతాపాలను, మొఱ్ఱలను ప్రార్థనలతో, ఉపవాసాలతో ప్రభువుకు సమర్పించుకోండి, వీని వలన మెస్సయాను కోల్పోకుండా.

## 17. యేసుకు తైలాభిషేకం చేసిన స్త్రీ (రోన్నీపౌల్)

**చదువుడిః లూకా 7ః 36-50**

యేసు ఎల్లప్పుడు ప్రజలను మార్చడానికి వారి గృహాలే సరియైన స్థలములు అని. యేసు ఉన్న రోజులలో ఉపచారం ఎంతో అద్భుతంగా ఉండేది కాని అధికంగా సమమైన వాళ్ళ మధ్య ఉండేది. కాని ధనిక, బీద, పాపులు, ధార్మికులు అనే భేధం యేసు ఎప్పుడు చూపలేదు.

పరిసయ్యులు మామూలుగానే మతపరంగా ఉంచారు మరియు సమాజ మందిరంలో నాయకులుగా ఉంటారు. ఆ స్త్రీ పాపపు జీవితం జీవించింది. పరిసయ్యులు తాము మంచికి నిలిచి అంచారు. ఆ స్త్రీ విరిగిన పాత్ర. కానీ ఇద్దరు వేర్వరుగా యేసును సమీపించారు. మనం ఏ రీతిగా యేసుని చేరుకుంటాము? ఒకవేళ మనం పరిసయ్యుడి వలె నిరీక్షణ ఉంటే, మన గెలుపు గురించి తెలుస్తుంది. అయినప్పటికీ మనం స్త్రీ వలె ఆలోచిస్తే తిరిగి మనలను మనం లెక్కించుకోవాలి అది నిజమా కాదా అని. పరిసయ్యుడు ఎప్పటికీ అనుకోలేదు. నేను దేవుని ద్వారా అంగీకరింపబడను అని, కానీ స్త్రీ ఎప్పటికీ అనుకోలేదు. తను దేవుని ద్వారా అంగీకరించబడతాను అని.

యేసుకు సేవ చేయాలని స్త్రీ అనుకుంది - ఏమీ ఆశించకుండా ఆయనకు సేవ చేయుడి. ఆమె తన కన్నీటిని తల వెంట్రుకలను వాడి పాదాలను తుడిచెను. (రోజంతా నడిచాక యేసు పాదాలు మురికిగా మారాక, కాళ్ళు కడుక్కోవడానికి సీమోను ఎలాంటి నీళ్ళు ఇవ్వప్పుడు). ఆమె ఇంకొంచెం ముందుకు వెళ్ళి అత్తరు

పోసి పాదాలను ముద్దాడెను. యేసు పట్ల నీ ప్రేమను చూపించడానికి, కృతజ్ఞత తెలియజేయడానికి ఎప్పుడు ఏదైనా ప్రత్యేక క్రియ చేసావు.

పరిసయ్యుడు తను చేయగలిగిన ఉత్తమమైనది తీర్పు తీర్చుట చేసెను॥ నాయకుడిగా, శిష్యుడిగా ఇతరులకు తీర్పు తీరుస్తాము. అయితే తప్పేంటి? కాని మనల్ని మనం తీర్పు తీర్చుకోం. అదే సీమోను మరచిపోయాడు. సీమోను కేవలం స్త్రీ పట్ల చిన్నచూపు చూడడమే కాదు. కాని యేసు సామర్థ్యాన్ని శంకించెను. ఆ స్త్రీ గురించి సరిగ్గా అంచనా వేయలేదు అని. యేసు ఎందుకు సీమోను కథ చెప్పెను? నాతాను ఎందుకు దావీదుకు కథ చెప్పెను? సీమోను, దావీదు తీర్పు తీర్చుటలో ఆరితేరిన వారు. కాని వారిని వారు తీర్పు తీర్చుకోలేదు. అయినప్పటికీ ఇతరులకు ఇచ్చే తీర్పు వారికి ఒప్పుదల కలిగించలేదు. మనలను ఒప్పించడానికి యేసు ఎలాంటి కథ చెబుతారు? ఆ కథ ఏమిటి? ఎవరు ఎక్కువ ప్రేమిస్తారు? అధిక అప్పులు క్షమించబడినవాడా లేక తక్కువ అప్పులు క్షమించబడినవాడా? మన పాపాలు ఎంత శాతం క్షమించబడ్డాయి? మనకు క్షమింపబడ్డ పాపాలు నిజంగా గొప్పవి అని ప్రవర్తిస్తున్నామా? లేక ఇతరులను తీర్పు తీర్చుటకు తొందరబడతామా?

ఆ స్త్రీ ఆ పరిసయ్యుడికి తీర్పు తీర్చి ఎందుకు యేసుకు సరిగ్గా ఉపచారం చేయట్లేదు అని అడగొచ్చు. కానీ ఆమె తన ప్రేమను యేసుపై కేంద్రీకరించెను. యేసు ఆమె పాపాలను క్షమించెను. ఇతరులను క్షమించే వరకు మనము బందీలమే యేసే మనకు విడుదల కలుగజేస్తారు. యేసుతో మనకు ఉన్న భద్రతకు విశ్వాసమే పునాది. స్త్రీకి విశ్వాసం ఉంది. యేసుతో భద్రత ఉంది ఆమెకు, పరిసయ్యుడికి అన్న స్థానంపై విశ్వాసం ఉంది అతని భద్రత దానిలోనే ఉంది.

చివరిగా ఆమె విశ్వాసం ఆమెను రక్షించింది. ఏ రీతిగా వినయంతో క్షమాపణ అడగాలో ఆమె మనకు నేర్పించింది. యేసు ఆ స్త్రీకి తన సమాధానం

ఇచ్చెను. యేసు ఆ స్త్రీని రక్షించడానికి ఎలాంటి అవధలు పెట్టలేదు. అయోమయ స్థితిలో వచ్చి సమాధానంతో వెళ్ళింది. సువార్తతో తగిన మార్గంలో ఆమె కథ ఉంది. నిజంగా ఒక గుర్తింపు లేని ఒక నాయకురాలు.

**ఉపయోగించవలసినవి:** బాప్తిసానికి ముందు తర్వాత మన పాపాల చిట్టా వ్రాయడం ద్వారా మనకు మనం తీర్పు తీర్చుకుందాం. ఇదే ఒక పరీక్ష మనకు మనం ఒకవేళ క్షమింపబడని పరిసయ్యుడిగా ఉన్నామా? లేక క్షమింపబడిన స్త్రీ వలె ఉన్నామా?

# 18. పుట్టుకతో అంధుడైన మనుష్యుడు (హిమాన్షు)

<u>యోహాను 9:13 బాధ యొక్క రెండు ఉద్దేశ్యాలు.</u>

ఆ మార్గం గుండా వెళ్తున్నప్పుడు పుట్టుకతో అంధుడైన ఒకనిని చూచెను, అతని శిష్యులు అడిగెను. రబ్బాయి ఎవరు పాపం చేసారు, ఈ మనుష్యుడా? అతని తల్లిదండ్రులా? యేసు సమాధానం ఇచ్చెను, “అతను పాపం చేసాడని కాదు, వారి తల్లిదండ్రులు కాదు, దేవుని క్రియలు అతని ద్వారా ప్రత్యక్షపరచబడడానికి. (యోహాను 9:13).

ఇలాంటి సంభాషణలో ఎప్పుడన్నా మీరు పాల్గొన్నారా? మీయొక్క అభిప్రాయం ఏమిటి?

శిష్యులు గాయాలను, పాపానిపైన కేంద్రీకరణ పెట్టి, దేవుడి పనిని గమనించలేకపోయారు. మనము అలానే చేస్తాము. దేవుడు మన జీవితాలలో పనిచేసే పరిస్థితికి మీరు ఎప్పుడైనా ఆలస్యంగా చూసారా? ఎలాంటి ఆలోచనలతో నీవు సతమతమౌతావు? దేవుడు ఇలా నా జీవితంలో జరగడానికి ఎందుకు అనుమతి ఇచ్చెను? ప్రపంచంలో చెడు ఎందుకు ఉంది? ప్రేమించే దేవుడు ఆకలితో చిన్నారును చనిపోనిస్తారా? ఇలాంటి ప్రశ్నలలో ఏదో ఒక ప్రశ్నవలె మనమందరం ఆలోచించి ఉంటాము.

దేవుని జ్ఞానములో, పాపం ఎక్కడ పుట్టింది, ఎక్కడ నుండి వస్తుంది. అనే రహస్య బయలుపరచకూడదని అతను నిర్ణయించుకున్నాడు (ద్వి॥కా॥ 29:29).

ఈ రహస్యం మనలను అధికంగా రగిలించి, ఏదో ఒక సంఘటనకు దేవుడిని బాధ్యుడను చేసి ఆయనను ఎన్నటికి క్షమింపకుండా, ఏదో కేవలం పూర్తికాని

చిత్రాన్ని చూసి ఇంకోవైపు వున్న పూర్తైన సంపూర్ణ చిత్రాన్ని చూడడంలో విఫలము అవుతాము. మనకు తెలుసు దేవుని ప్రేమించు వారికి, అంతా మేలే జరుగును అనే విషయం (రోమా 8:28).

రోగంపై కేంద్రీకరణ పెట్టడానికి బదులు దాని నివారణ అయిన యేసుపై కేంద్రీకరణ పెడదాము. శిష్యులు అనవసరమైన విషయాలపైన దృష్టి పెడుతున్నారని యేసు సెలవిచ్చెను. ఎవరిపైనో ఆరోపించాలి అనే విషయాలను ప్రక్కన పెట్టి దేవుని తట్టు తిరిగి ఆయనను ఆరాధిద్దాం. బాధ అనే సమస్యతో వారు అంధులైనారు. దేవుని మహిమని చూచుటకు బదులు, దేవుని పని చూచుటకు సులువుగా విఫలమయ్యారు. ఒక నిమిషము దానిని గురించి ఆలోచించు. నీ జీవితంలో నీ చుట్టూ ఉన్నవారి జీవితాలలో సమస్యలు శోధనలూ చూస్తు ప్రదర్శింపబడి దేవుని మహిమను చూచుటలో విఫలమయ్యావా? కష్టాలలో నుండి దేవుడు మంచిని కలిగిస్తాడు అనే విషయం గ్రహించకుండా దీనికి యోసేపు ఒక సరియైన ఉదాహరణ, తన సోదరుల ద్వారా అమ్మబడి, బానిసగా మారి, చెరసాలలో వేయబడి, తరువాత రాజు యొక్క కుడి భుజంగా మారెను. (ఆ॥ కా॥ 50:20). మన అందరి గొప్ప పాపాలను యేసు తీసుకొని, అమాయకుడి మరణం, వాటిని దేవుని మహిమ కార్యాలుగా మార్చి అందరికి తెలిసేరీతిగా.

అన్వయించుకోవలసిన విషయం:-

నీ చుట్టూ ఉన్న బాధను నీవు ఎలా చూస్తున్నావు? నీ పరిస్థితిలో దేవుడు తన శక్తిని చూపించు లాగా ప్రార్థన చేయుము.

## 19. ఒక రోమా శతాధిపతి యేసును ఆశ్చర్యపరచిన నాయకుడు

(జాన్ బ్రిట్టొ)

<u>చదవవలసినః మత్తయి 8:5-13/లూకా 7:1-10</u>

నిజమైన విశ్వాసం ఎల్లప్పుడూ యేసును ఆశ్చర్యపరిచెను.

యేసు యొక్క అధికారాన్ని అర్థం చేసుకున్నప్పుడు నిజమైన విశ్వాసము ప్రారంభమౌతుంది.

ఇక్కడ శతాధిపతి కథ చూస్తే ఆయన యేసును కలసి తన సేవకుడిని స్వస్థపరచమని అడిగెను. సహాయం చేయుటకు యేసు వెంటనే అంగీకరించెను. కానీ శతాధిపతి యేసు సహాయాన్ని తిరస్కరించి యేసు ఆశ్చర్యపడే రీతిగా కేవలం మీరు ఆజ్ఞ ఇస్తే చాలు అని అనెను. శతాధిపతి కనుగొన్నాడు నీలాంటి మనుష్యుడికే భూమిపై ఇంత అధికారం ఉంటే పరలోకుం నుండి వచ్చిన యేసుకు ఇంకెంత అధికారం ఉంటుంది.

శతాధిపతి విశ్వాసం యేసును ఆశ్చర్యగొలిపెను. ఆయన ఆశ్చర్యానికి గురైన విషయమేమిటంటే శతాధిపతి గురించి మాటాడిన యూదులకు ఇలాంటి విశ్వాసం కలుగలేదు. (లూకా 7). ఇశ్రాయేలీయులలో ఇంతటి విశ్వాసాన్ని చూడలేదు అనెను. అసంభవమైన విషయం శతాధిపతి యేసును ఆశ్చర్యపరిచెను. అతను ఒక అన్యుడు, వేరే మతంలో పెరిగినవాడు. అతను ఒక రోమీయుడు, పాలస్తీనాలో నివాసం ఉంటూ యూదులను, చక్రవర్తి పరిపాలనను క్రింద ఉండేలా చూసే వ్యక్తి. ఇతరులతో పోలిస్తే ఒక గొప్ప స్థానాన్ని అతను పొందాడు. అంటే మనం బైబిల్‌లో ఒక గొప్ప నాయకుడు ఇలా ఉండాలి అని ఊహించినట్టు కాదు.

ఇలాంటి విశ్వాసానికి మూలము ఏది అనగా శతాధిపతి యేసు యొక్క అధికారాన్ని గ్రహించెను. ఎప్పుడైతే యేసు యొక్క అధికారాన్ని గ్రహిస్తామో అప్పుడు మనం ఆయన గొప్పతనాన్ని సర్వాధికారాన్ని గ్రహిస్తాము. అప్పుడు మనం దేవుని పట్ల యేసు పట్ల ఉన్న అవగాహన మారుతుంది. మన ప్రార్థనలు మారుతాయి.

**నిన్ను నీవు పరిశీలించుకో:**

1. యేసు యొక్క అధికారం గురించి, నీ అవగాహన ఎలా ఉంది? నీ జీవితంలో ఎలాంటి విషయాలలో ఆయన అధికారం క్రింద జీవిస్తూ, ఎలాంటి విషయాలలో జీవించుట లేదు.

2. నీ ప్రతిరోజు బైబిల్ పఠనం ఎలా ఉంది? నీవు బైబిల్‌కు విధేయుడవు అనే విషయం నీ జీవితంలో కనిపిస్తుంది? అయితే ఎలా?

**చేయవలసిన పని:**

1) నీకు దేనిపై అధికారం ఉందో వాటిని వ్రాయండి - కుటుంబం /బంధువులు/ సంఘం/ పరిచర్య - వీటిలో దేవుడు పెట్టిన అధికారాన్ని వివరించండి.

2) యేసు యొక్క అధికారంతో వివేకంతో ఆలోచించు – ఏ రీతిగా యేసు వలన అధికంగా సాధ్యమైన విషయం ఏమిటంటే నీ మార్గంలో వచ్చే ప్రతి పరిస్థితి యేసు ద్వారా స్పష్టపరచబడును మరియు పరిష్కరించబడును.

3) యేసు అధికారంతో ఆలోచించు, జీవితంలోని కొన్ని విషయాలు - నీవు ఆశించినట్టు ఎందుకు యేసు సంభాళించకు లేక స్పష్టపరచకు అనే విషయం.

## 20. కురేనీయుడైన సీమోను

(బెన్ డి'సౌజా)

<u>చదువుడిః మత్తయి 27:32, మార్కు 15:21-22 మరియు లూకా 23:26</u>

యేసును రాత్రింబవళ్ళు అక్కడే ఉండి సంకెళ్ళతో బంధింపబడి గిత్సెమనే నుండి అనీస్‌కు అక్కడ నుండి కైఫాకూ, అక్కడ నుండి పిలాతు వద్దకు కొనిపోబడెను. హెరోదు వద్దకు కొనిపోబడి తర్వాత గవర్నర్ వద్దకు, అక్కడ నుండి కొరడాలతో సైనికుల ద్వారా కొట్టబడి, అతను అలసిపోయి పూర్తి రక్తాన్ని కోల్పోవడం తీవ్రంగా ఉంది. ఇప్పుడు అతను సిలువ వేయబడే సిలవ చెక్క దిమ్మెను మోపారు. అది 30 నుండి 40 పౌండ్ల బరువు కలిగి బాధితుడి భుజానికి అతికించెను.

ఈ పరిస్థితిలో యేసు ఆ బరువైన చెక్క దిమ్మెను మోయలేక పోయెను. అలెక్సాంద్రునకును, రూఫునకును తండ్రియైన, కురేనియుడైన సీమోను అను ఒక మనుష్యుడు ఆ రాజ్యంగుండా వెళ్తున్నప్పుడు అతనిని సిలువ మోయుటకు బలవంతపెట్టెను'' (మార్కు 15:21)

**ఈ యొక్క ఆశ్చర్యంతో, ఇంకొక వ్యక్తి కథలోకి ప్రవేశించెను.**

కురేను ఇప్పుడు ఉత్తర ఆఫ్రికాలోని, ట్రిపోలి, లిబియా దగ్గర ఉంది. సీమోను అంత దూరం నుండి ప్రయాణం చేసి ఈ ప్రదేశం గుండా వెళ్ళుటకు, ఆ ఆధ్యాత్మిక ప్రయాణం కొరకు అనేక సంవత్సరాలు దాచి ఉంచెను అనే విషయంలో ఎలాంటి సందేహం లేదు, అతనిని జీవితంలో ఆ సంవత్సరం ఎంతో గొప్పది. జీవితంలో ఒకేసారి లభించే అనుభవం కోసం తన కుమారులను తెచ్చెను.

**<u>ఈ సేవలకు ప్రారంభంలో సీమోనును బలవంతం చేసినప్పుడు అతనికి కలిగిన ప్రతిచర్య ఊహించడం అంత కష్టమైన పనికాదు.</u>**

- మనలను ఎన్నుకొన్నప్పుడు ఒక ఆశ్చర్యం (ఇంతమందిలో నేనే ఎందుకు?)
- అసలైన ప్రణాళికలో అకస్మాత్తు మార్పు ఎంతో ఆటంకం కలిగిస్తుంది (నేను దీనిని ఎదుర్కొనుటకు సిద్ధంగా లేను)
- రోమా అధికారులు మరియు యూదా నాయకుల ముందు ఒక నేరస్థుడిగా ముద్ర వేయబడిన వ్యక్తితో కలసి పనిచేయుటకు అయిష్టత కలిగి
- నేరము మోపబడిన వాళ్ళకే సిలువను ధరించాలి అనే విషయం కేంద్రీకరణ ఎంతో సిగ్గుగా అనిపిస్తుంది.

సీమోను అనుభవం మరియు మనకు సమానం కాకపోవచ్చు కాని ప్రతిచర్యలు సమానంగా ఉంటాయి. మనకు కనిపించిన సిలువను ఎలా మోస్తాము అనే విషయాలను ప్రతిబింబిస్తాయి. సీమోనుకు సిలువ ఊహించనిది, మనకు తరచుగా ఊహించనిది సిలువ. అతను తిరస్కరించలేకపోయెను, మనము కూడా. కొన్ని సందర్భాలలో కొన్ని ప్రశ్నలకు సమాధానాలు దొరకవు. సీమోను యేసును కలిసే దాక. అవే సందేహాలను ఉపయోగించి మనలను పరిశీలించుకోవాలి.

- తెలిసి సిలువ గుండా చూస్తామా (సీమోను వలె కాక, అతను యేసుకు సహాయం చేయుటలో) సిలువ లేకపోతే పునరుత్థానం లేదనే విషయం.
- ఇతరులతో సంభాషించినప్పుడు ఇలాంటివి మనకు లభిస్తాయి, ప్రత్యేకంగా కుటుంబంతో మరియు స్నేహితులతో, శోధనల గుండా వెళ్ళునప్పుడు సహాయం, సహకారం, లేక అవి మన ఆధ్యాత్మిక ఎదుగులకు అడ్డంకులుగా

ఉన్నాయా? ఏ సమయంలోనైనా ఓపికతో సిలువను మోసే ఉదాహరణలుగా ఉన్నామా?

- మన శోధనలలో పరిశుద్ధాత్మ పనిచేయాలని ఓపికతో ఉంటామా, మనలను పరిపూర్ణులను చేయుటకు అనుమతిస్తామా? కష్టాలు వస్తాయని తెలిసి, ఆత్మలో అలాంటి సవాళ్ళు ఎదుర్కొనుటకు ప్రార్థన చేస్తామా?

ఏదైతే పౌలుః ఇప్పుడు మీ కొరకు నేను అనుభవించుచున్న శ్రమల యందు సంతోషించుచు, సంఘము అను ఆయన శరీరము కొరకు క్రీస్తు పడిన పాట్లలో కొన్నింటినైనా నీ వంతు నా శరీరమందు సంపూర్ణము చేయుచున్నాను (కొలస్సీ 1:24)

శ్రమలు భరించడం వలన కలిగి ఆశీర్వాదాలను ఆతృత తెలియజేస్తారు? లేక ~~ఈ~~ అనుభవాలను చెప్పకుండా వెనుకకు నెట్టేస్తామా? ముందుకు వెళ్ళే కొద్దీ, మనము సీమోను చేసినట్లు, అనుభవం మనలను మార్చేలా, క్రీస్తుకు సమీపంగా వెళ్ళుటకు, మన సాక్ష్యాలను పంచుకుంటూ కుటుంబం (ప్రత్యేకించి పిల్లలు), స్నేహితులు, ఇంకా మనం కలిసే ఇతరులకు సహాయపడతాము.

**క్రీస్తును అనుసరిస్తూ ముందుకు వెళ్దాముః** లూకా 9:23 మరియు ఆయన అందరితో ఇట్లనెను
ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకుని, ప్రతి దినము తన సిలువను ఎత్తుకొని నన్ను వెంబడింపవలెను.

కురేనీయుడైన సీమోను గురించినది ''లూకా''లో చెప్పిన విషయాలను గమనించండి'' సిలువను అతనిపై పెట్టిన తర్వాత, యేసు వెనుక మోస్తూ వెంబడించేలా (23:26 సాధారణంగా, ఎలా ప్రార్థన చేస్తాం అంటే) భారం తొలగిపోవాలని, విడుదల కొరకు దేవుణ్ని అడగడంలో ఎలాంటి తప్పులేదు. దేవుడు మన బాధను తగ్గిస్తే వెంటనే మనం దానిని గుర్తించాలి, స్వస్థతను బట్టి ఆయనకు కృతజ్ఞత తెలియజేయాలి. ఒకవేళ నొప్పిని తీసివేయనప్పటికీ,

ఆయన దాని ద్వారా మనం విశ్వాసంలో ఎదుకుటకు ఉపయోగిస్తున్నారని, నిరీక్షణ కలిగి ఉండి లేక ప్రేమతో ఆయన చిత్తానికి సమర్పించుకోవాలి.

సీమోను విషయంలో, యేసు తన సొంత మార్గమైన సిలువను ఉపయోగించి అతని సమీపానికి తెచ్చుకున్నారు, అలాంటి సమ్మేళనం అతనికి కలిగి ఉండేది కాదు. లేక క్రైస్తవ లోకాన్ని ఎదుర్కొనే అవకాశం కలిగి ఉండేది కాదు. ఒకవేళ యేసుతో కలిసి ఆ మార్గంలో సీమోను నడవకుంటే సువార్తపైన కేంద్రీకరణ నిలిపి ఉండేవాడు కాదు. దాని కారణంగా సీమోను కుమారులు క్రైస్తవులుగా మారి ఉండేవారు కారు. (ఎవరికి తెలుసు వారు ఎంతమందిని మార్చేవారా)

నీ జీవితంలో సిలువలకు దేవుడు ఉంచుతారు వేటినైతే నీవు భరించగలవో, నీవు కృతజ్ఞత కలిగి ఉన్నావా? మరియు సరియైన తలంపులను కలిగి ఉండి ఓపికతో వాటిని మోస్తూ ఉన్నట్లైతే చివరి వరకూ నీ జీవితంలో మార్పు నిలిచిపోతుంది.

## 21. సిలువపైన నేరస్థుడు (బీనా ఫిలిప్స్)

లూకా 23:26-43

**ఎలాంటి పేరు లేని ఒక పాత్ర, ఒక నేరస్థుడు, కాని మన హృ దయాంతరంగాలలోకి తొంగి చూసేలా చేసే వ్యక్తి.**

ఆ ముగ్గురిని బహిరంగంగా ఉంచారు, వారి వీపులపై సిలువను మోయిస్తూ, వారు చేసిన నేరాలను ప్రదర్శింపజేస్తూ, చూసే వారిని హెచ్చరిస్తూ వారి వలె జీవిస్తే ఏమి జరుగుతుందో తెలియజేస్తూ వారందరూ సిలువపై వ్రేళాడుతున్నప్పుడు, అతను యేసును చూసి, గుడ్డివారిని స్వస్థపరిచిన, కుష్టువారిని, కుంటివారిని, తుఫాను ఆపిన, మరణించిన వారికి జీవం ఇచ్చిన, కాని ఈ సమయంలో మేకులు కొట్టబడి సిలువకు వ్రేళాడదీయబడి, ప్రతీ శ్వాసకోసం పోరాడుతూ, తనకు తానుగా ఏ సహాయం దొరకని నిస్సహాయ స్థితిలో ఉండెను. అతను గమనిస్తుండగా జన

సమూహం ఎగతాళి చేయుట, ఏరియాను క్రిందికి దించుమని సవాలు చేస్తూ, సిలువ నుండి దిగుము, నీవు దేవుడవని నిరూపించుకో, అతనికి ఒక దురభిప్రాయం కలిగి, అలక్ష్యం చేసి ............ అతను ఈ రీతిగా ఆశించి ఉండవచ్చు. ఈ భయంకరమైన మరణం నుండి తప్పించుకటు ఒక అద్భుతం చేసి తనను తన స్నేహితులను రక్షించాలని కోరి ఉండవచ్చు. తమను చిత్రవధకు గురిచేసే వారిపై ఒక మెరుపు తెప్పించి, ఒక భూకంపం వారిని విడుదల కలిగించేలా? ఆయన శక్తిని కోల్పోకుండా. ఒకవేళ ఈ రీతిగా జరగాలని ఈయన 'యూదుల రాజు'

ఇలాంటి మరణం పొందాలని తన హృదయం చిక్కకుండా. ఇంకను అతను ఈలాగు చెప్పుట వినెను ''తండ్రీ వీరు ఏమి చేయుచున్నారో యెరుగరు. గనుక వీరిని క్షమించుము'' అతను ఒప్పుకోగలిగాడు. ఒకవేళ తనను హింసించే, చంపాలని చూసే వారి గురించి ప్రార్థించి క్షమించగలరు అంటే ఈయనే దేవుడు. ముఖము చెదరగొట్టబడి, గాయాలపాలై రక్తం కారుతూ, కళ్ళు చెదరిపోయి బాధలో ఉన్నప్పటికీ, ఎంతో కనికరం చెందెను. నేరస్థుడి హృదయం కరిగిపోయింది. తనను హింసించే వారిని ప్రేమించే గుణం కలిగిన ఈ అమాయక వ్యక్తిని చూసి ఒప్పుదల కలిగింది. తన పాపాలను బట్టి తన మదిలో భీతి మొదలయ్యెను, అనేక కౄరమైన క్రియలు, ఆ ముఖము, ఇతరులను ఎంతగానో గాయపరచిన అనేక మంది ముఖములు గుర్తు చేసెను. అనేకంగా కన్నీరు విడచిన కళ్ళు, ఇతని దుష్కార్యాల వలన విరిగిన అనేక మంది హృదయములు.

ఈ మనుష్యుడు, సిలువలో విరుగుటకు నిర్ణయించుకొని, అసలు చూసినట్లైతే విరిగిన హృదయం కలిగిన వారికి స్వస్థత దయచేస్తూ............. అందరినీ ఎలా క్షమించారో అనే విషయం గుర్తు చేసుకుని ............... కనికరం చూపించి, పాపపు స్త్రీ జీవితాన్ని మార్చి, వ్యభిచారంలో పట్టుబడ్డ స్త్రీ, జెకర్యా, పాపులు సుంఖపు గుత్తదారులు ................. యేసు నుండి రెండవ అవకాశం ఆశించి. పశ్చాత్తాపం వలన కలిగిన దుఃఖంతో అతను పాపపు జీవితం వలన ధారలుగా

కారుతూ, మరణం మరియు నిత్యాగ్నికి భయపడటం వలన కలిగినది. అకస్మాత్తుగా వేరే నేరస్తుడు యేసును అవహేళన చేసెను. దేవునికి భయపడనందుకు వెంటనే అతనిని గద్దించెను, నీతితో కూడిన కోపంతో, నీవు దేవుని రాజ్యంలోనికి వెళ్ళినప్పుడు నన్ను గుర్తు చేసుకోమని యేసుని వినయంతో కోరుకొనెను. ఆ మాటలు మార్పు చెందిన తన హృదయానికి గుర్తులు. నమ్మశక్యం కాని సంతోషంతో కేకలు పెట్టెను. ఎప్పుడైతే యేసు తనతో కూడా పరదేసుకు తీసుకువెళ్తా అన్నప్పుడు, లభించిన అద్వితీయ క్షమాపణ బట్టి, ఆశ్చర్యకరమైన కృపను బట్టి, మనకు తెలుసు మొదటిలో ఈ నేరస్థులు అందరితోపాటు కలసి యేసును దూషించిరి (మత్తయి 27ః 39-44, మార్కు 15ః32). తనకు అనుకూలంగా పరిస్థితి మారుతుంది ఏమో అని స్వార్ధంతో ఆలోచించెను, పూర్తి ప్రపంచ రక్షణ గురించి ఆలోచించకుండా. మనకు అనుకూలంగా పరిస్థితులు లేనప్పుడు మనం దైవదూషణ చేస్తామా లేక మన ప్రార్థనలకు సమాధానం దొరకనప్పుడు, కఠిన పరిస్థితులు జీవితంలో కలిగినప్పుడు దేవుడ్ని దూషిస్తామా? ఆరోపించుట, సణుగుట, గొణుగుట దేవుడ్ని ప్రశ్నించుట చేస్తామా? ఈ నేరస్థుడిలో అభినందించదగ్గ విషయం ఏమిటంటే సిలువ వద్ద ఇతను మాకు మనస్సు పొందెను. సిలువ వలన ప్రతిరోజు మనకు ఒప్పుదల కలుగుతుందా? సిలువ మన జీవితంలో కేంద్రబిందువా లేక ప్రభు బల్లకు మాత్రమే పరిమితమైనదా ఆదివారాలలో.

2.కొరంథీ 5ః14-15లో మనలను మనము ప్రతీరోజు ఉపేక్షించుకొనుటకు బలవంతం చేసుకుంటున్నామా, ఇంకా అధికంగా పనిచేసి, మన శక్తిని త్యాగం చేసి, వనరులు, సిలువలో క్రీస్తు కొరకు.

ఈ నేరస్థుడు తరువాత తన పాపాలకు బాధ్యత తీసుకొనెను, మరియు తీర్పును అంగీకరించెను. మన పాపాలకు మనమే బాధ్యత తీసుకుంటామా చిన్న చిన్న తప్పులకు? లేక ఇతరుపై నేరం మోపుతామా? మన పాపాలు ఒప్పుకొని

తెలియజేయడానికి బదులు మనలను మనము సరిగ్గా ఋజువు చేయుటకు కొట్లాడుతామా?

అనేక సందర్భాలలో నీ తప్పులను అంగీకరించుటకు తిరస్కరించాను, వాదించి నన్ను నేను రక్షించుకొనుటలో, పాపాలు అంగీకరించి క్షమాపణ కోరడానికి బదులు నీ భర్తతో, పిల్లలతో వాదించాను. ఈ యొక్క నేరస్థుడి గురించి ఇంకొక గొప్ప విషయం ఏమిటి అంటే క్రీస్తును గురించి ధైర్యంగా మాట్లాడెను, దేవునికి భయపడనందుకు తన స్నేహితుడిని గద్దించెను. జనములు కేకలు పెడుతున్నా బాధలో, మరణంలో ఉన్నా అతను మాట్లాడెను. మనం సత్యాలను మాట్లాడుతామా? మన విశ్వాసాన్ని ధైర్యంగా పంచుకుంటామా, ఎలాంటి పరిణామం ఎదురైనా? లేక తిరస్కరింపబడుతూ వేరేగా చూడబతాం అని భయపడతామా? విశ్వాసం పంచుకోవడాన్ని మన అసౌకర్యాలు, అనారోగ్యాలు ఆపుతాయా. మన జీవితాన్ని వాక్యాన్ని ఇతరులకు పంచకుండా ఏది ఆపలేదు అనే ఒప్పుదల మీకు కలిగిందా? క్రీస్తు అందించిన కృపను ఆ నేరస్థుడు ఓపికతో.

విరిగి నలిగిన హృదయంతో తన జీవితం యొక్క చివరి దశలో అంగీకరించెను. ఆయన కృపను అంగీకరించకుండా ఉంటామా? క్షమాపణ పొందడానికి చాలినంత మంచి క్రియలు చేస్తామా? మనకు లభించిన కృపను ఇతరులకు ఉచితంగా పంచుతామా?

**చేయవలసిన క్రియలుః-**

1. దేవుని పట్ల మీకు ఏవైనా విరోధాలు ఉంటే వ్రాయండి, లేక ఆయనను ఏ నిమిత్తమైనా వ్యతిరేకిస్తే. వాక్యంపై ధ్యానించి ప్రార్థన చేసి నీ హృదయం కొరకు సహాయం తీసుకో.

2. సిలువను బట్టి ప్రతిరోజు నీవు క్రీస్తును పోలి నడుచుకొనుటకు తగిన విషయాలను వ్రాయుము, బాధ్యత తీసుకొని నీ పాపాలను గుర్తించు. పాపాలు ఒప్పుకొని, తగిన వారిని క్షమాపణ అడుగు.
3. ఎవరికైతే బోధించకుండా ఉన్న వారికి ధైర్యంగా విశ్వాసం పంచుకొనడానికి సహాయం కొరకు ప్రార్థన చేసి, లేక సాహసంతో దేవుని వాక్యాన్ని పంచుకో
4. నీవు పాప భారంతో దేవుని కృపను అంగీకరించలేకపోతే, ఒప్పుకొనుటకు నిర్ణయించుకొని, ఎవరినైనా క్షమించకుండా ఉంటే, సహాయాన్ని తీసుకొని సంబంధాన్ని సరిచేసుకోండి.

## 23. దొర్కా /తబిత

(జాస్మిన్ పిచ్చముత్తు)

ఇతరులను ప్రేమించడం ద్వారా నీ జీవితానికి ఒక అర్థాన్ని తీసుకొని రావచ్చు. నీ చుట్టు ప్రక్కల ఉన్న సమాజాన్ని ప్రేమించుటకు సమయాన్ని సమర్పించు. మన జీవితాలలో ఒక ఉద్దేశ్యము, అర్థం ఇచ్చుటకు చేయవలసిన వాటిపై కేంద్రీకరణ ఉంచు. ఎందుకనగా మనకు క్రీస్తు జీవితం తెలుసు. ఆయన స్నేహితుల జీవితాల గురించి తెలుసుకున్నాము. ఆయన జీవించి, మరణించి తమ జీవితాలను ఇతరులకు అంకితం చేయాలని నేర్పించెను. నీకు తెలుసా! ప్రపంచంలో ఉన్న అందరూ తాము మరణిస్తారని తెలుసు. విచారకరమైన విషయమేమిటి అంటే దానిని ఎవరూ నమ్మరు. దేవా! కృతజ్ఞతలు ఈరోజు నేను చనిపోతాను అని ఎవరు ప్రార్థన చేసి ఉండరు. ఒకవేళ ఏదో ఒకరోజు మనం మరణిస్తామని తెలిస్తే క్రియలను విభిన్నంగా చేస్తాము. ఒకవేళ నీవు మరణిస్తావని తెలిసి నీవు సిద్ధపడితే, నీ జీవితంలో నీవు అధికంగా పాలుపంచుకుంటావు. అదే దొర్కా లేక తబిత కథ. మనకు తెలిసిన –

ప్రేమించే సంబంధాలు, మన చుట్టూ ఉన్న విశ్వం, మనం భాగమైన సంఘం, సంఘంలో మనకు కలిగి ఉన్న స్నేహితులు, దైవికమైన ఆరాధన - వీటన్నింటినీ చాలా ఉచితంగా తీసుకుంటాము. కొన్ని సందర్భాలలో మనం మరచిపోతూ ఉంటాము. మనం ఎక్కడి నుండి వచ్చామో. ఈ స్త్రీ గురించి అధికంగా వ్రాయబడనప్పటికీ మన జీవితా కాలం ఒప్పుదల కలిగించేలా ఉంది. ఆమె పేరు తబిత. వేరే పేరు దొర్కా. గ్రీకులో ఈ పదానికి అర్థం "అరేబియా దేశపు జింక". యేసు జీవితానికి విలువ చెల్లించాలని ఆమె జీవితం బోధిస్తుంది.

అ॥కా॥ **9:36-42:** ఇక్కడ వాక్యం తబిత గురించి ఎల్లప్పుడు ఆమె చేసిన మంచి కార్యాల గురించి మాట్లాడుతుంది. సహాయంలో ఉన్నవారికి ఎల్లప్పుడు సహాయం చేసింది. కొన్ని సందర్భాలలో ఈ వాక్యాన్ని చదివి మంచిగా అనుకుని, వేరే వాక్యానికి వెళ్తూ ఉంటాము. నేను అనుకుంటాను ఆమె ఎప్పుడూ మంచే చేసింది. ఏదో కొన్ని సార్లు అని చెప్పలేదు గాని అనేకసార్లు అని చెప్పబడినది. ఇప్పుడు ఎంతమంది తల్లులు, పిల్లలు ఉన్నవారు ప్రతిసందర్భంలో ఇంట్లో ఓపికగా ఉంటారు. ప్రతీ సందర్భంలో మంచిగా? అది అసాధ్యం నీకు వివాహమైనది, నీ భర్తతో ఎల్లప్పుడు మంచిగా ఉంటావా? పూర్తి గౌరవంతో, ఎల్లప్పుడూ ప్రేమతో? అది ఎలా సాధ్యం? నీవు ఇరుగు పొరుగులో జీవిస్తున్నప్పుడు. నీ పొరుగు వారితో ఎల్లప్పుడు మంచిగా ఉంటావా? ఎల్లప్పుడు ఇంటి యజమానితో మంచిగా ప్రవర్తిస్తావా? అద్దెకు ఉన్నవారితో మంచిగా, ఆ విధంగా ఎలా ఉండగలవు? ఒకవేళ నీవు అత్తగానీ, కోడలుగానీ అయితే ఎల్లప్పుడు ఒకరితో ఒకరు బాగా ఉంటారా? అది అసాధ్యం కాని ఈ స్త్రీ ఎల్లప్పుడు మంచే చేసింది. అది నన్ను ఆలోచింపజేసింది. మొదటిగా ఆమె గురించి నేర్చుకున్న విషయం ఏమిటంటే?

**1) ఆమె కుటుంబాన్ని సృష్టించింది:-** అది అంత స్పష్టంగా లేదు తన కుటుంబాన్నీ కలిగి ఉంటే, కానీ తన చుట్టూ ఉన్న వారితో ప్రేమించే వారితో ఒక వలయాన్ని ఏర్పరచుకుంది. సత్యం ఏమిటంటే ఈ రోజులలో అలాంటి పునాదులు

లేవు, తమ కుటుంబం కోసం కాకపోతే నిలబడడానికి ఇతరులకు భద్రతతో కూడుకున్న స్థలం లేదు. అంత ఉత్తమమైన కుటుంబాలను, మనం కలిగిలేము గాని ఎవరో ఒకరిని కలిగి ఉన్నాము. ఇప్పుడు తబితకు ఒక విషయం స్పష్టమైనది ఆమెకు ఒక కుటుంబం కావాలి. ఎందుకంటే ఆమె అనారోగ్యానికి గురికాబోతుంది. నీకు గనుక ఒక సహకారం లేనట్లైతే, ఒక ప్రేమ, రక్షణ, సహాయం ఏవైతే కుటుంబాల నుండి వస్తాయో అంటే నీకు అధికంగా ఏమీ లేవు. జీవితంలో ప్రేమ అత్యధికంగా అవసరమైనది. కుటుంబం అంటే పిల్లలు, భర్తను కలిగి ఉండడం కాదు. అదికాదు. కుటుంబం ఒక అనుభవం. స్నేహితులు ఉండటం గొప్ప విషయం, కాని వారు రాత్రంతా నీతో కూర్చుని ఓదార్చి సహాయం చేయలేరు. నీ వివాహంతో మొదటిగా నీవు ఎవరు, తర్వాత అవతలి వ్యక్తి గురించి తెలుసుకో, ఆ తర్వాత ఆ వ్యక్తిని నీ జీవితంలో చోటు ఇవ్వగలవా? ఇవ్వలేవా? తబిత తన జీవితంలో అందరికి చోటు కల్పించే స్త్రీ. యొప్పలో అధికంగా గౌరవింపబడే స్త్రీ. అదే విషయం బైబిలు ఎఫెస్సీ 5:21-33 మాట్లాడుతుంది. ఇతర వ్యక్తిని నీవు గౌరవించలేకపోతే నీ జీవితంలో నీవు సమస్యలలో పడతావు. నీవు అవతల వ్యక్తికి నీ జీవితంలో చోటు ఇవ్వకపోతే నీవు నిజంగా సమస్యలలో పడతావు. మన ఇద్దరి మధ్యలో ఏమి జరుగుతుందో మాట్లాడకపోతే మనం పెద్ద సమస్యలో పడతాము.

ఒకవేళ ఇద్దరికి సమానమైన విలువలు, ఒప్పుదలలు, లేకపోతే మీరు లోతైన సమస్యల్లో పడతారు. వివాహంతో ఇద్దరికీ ఒకే రకమైన విలువలు ఒప్పుదలలు కలిగి ఉండాలి. గొప్ప విలువ ఏమిటి అని నేను అనుకుంటాను? నీ వివాహంలో నీకున్న నమ్మకం ఒక గొప్ప విలువ.

నీ వివాహంపై నీకు నమ్మకం ఉందా? దీని గురించి ఆలోచించండి, ఇంకా వివాహం మరియు కుటుంబం గురించి కలిగిన ఒప్పుదల గురించి ఆలోచించండి. మన కుటుంబానికి గౌరవం ఇస్తామా? మన పిల్లలకు, మన భాగస్వామికి? నీవు మరణించినా జీవించాలని అనుకునేవారు ఎవరు నీ ప్రక్కన ఉన్నారు? తబితాను

అందరూ వదిలేసారు, ఆమె మరణించినది. కానీ సోదరీలు ఆమెను అలా వెళ్ళిపోనివ్వలేదు. ఆమె బ్రతకాలని ఆశించారు. మనం మరణించాక బ్రతికి ఉండాలని మనలో ఎంత మంది అనుకుంటారుయ నన్ను ప్రేమించే వారు నీవు మరణించాక నన్ను గుర్తు చేసుకుంటారా? మనం నిజంగా ఆలోచించాలి - అలాంటి జ్ఞాపకాలను మనం సృష్టిస్తున్నామా? అదే పూర్తిగా తబిత జీవితం మొత్తంగా.

**2.** తన పూర్తి శక్తిని ప్రజల కొరకు ఖర్చు పెట్టింది: నీవు గమనించావా ప్రజలపట్ల ఆమెకు ఎంత అంకిత భావం ఉందో ప్రజలు వచ్చి పేతురుకు చెప్తూ ఉన్నారు. ఈ వస్త్రాలను చూడండి, ఇది చూడండి, మరియు పేతురు ఇది చూడండి'', పేతురు ఒక ఒత్తిడికి లోనై ఉన్నాడు. పేతురు ఒక గొప్ప అపొస్తలుడు. అతను యెరుషలేములో ఉన్నాడు. వారి సంఘానికి ఈ స్త్రీ చాలా ముఖ్యమైనది, ఏ సంఘానికైతే యెరుషలేము నుండి పేతురు వస్తున్నాడో ....... ఎంత గొప్ప క్రైస్తవురాలను సంఘం కలిగి ఉందో పేతురూ చూడాలని సంఘం ఆశించినది. అవధులు లేని ప్రేమకు ఆమె విలువనిచ్చినది. క్రైస్తవురాలిగా ఒక్క విషయంలోనే ఆమె పూర్తిగా నమ్మకం ఉంచినది. అవి ఎలాంటి సమయాలని ఊహించండి. 1వ శతాబ్దపు సంఘం క్రైస్తవులుగా ఉన్నందుకు ప్రతీవారు చంపబడే సమయం. వారి ప్రాధాన్యతలు లాక్కోబడ్డాయి. పిల్లలు వధించబడ్డారు. సగం మంది బందీలుగా రోమాకు కొనిపోబడ్డారు. క్రైస్తవుడిగా ఉండడం అపాయకరమైనది. వీటన్నిటికి నడుమ ఆమె చెబుతుంది. నేను ఇతరుల కొరకు జీవించాలి అని. వ్యాపారంలో గెలవడానికి ఎప్పుడూ బేరమాడుతాం. మనకు కావలసింది దొరికే దాకా బేరమాడుతాం. ఒకవేళ సంఘంలో ఎదుగుతున్నప్పుడు అలాంటి విషయాలకు అలవాటు పడ్డామేమో. మనకు కావలసిన దాని కొరకు బేరాలాడుతూ ఉంటాము. నా మాట గెలవాలనుకుంటున్నాను. ఇతరులు నన్ను గెలవనివ్వడం లేదు.

ప్రేమ చాలా విభిన్నమైనది. ఎలాంటి బేరసారాలు ఉండవు. నీ పరిస్థితి నీ విషయంలో ఎలాంటి సంబంధం కలిగి ఉంటానే అలాగే ఇతరుల పట్ల అదే సంబంధం కలిగి ఉంటారో అదే ప్రేమ. మీకు తెలుసా క్రీస్తు ఎంతో ఖచ్చితంగా చెప్పారు. యోహాను 15ః 9-13లో. ప్రపంచంలో అన్ని భాగాలలో అదే సమస్య. ప్రపంచరీతికరమైన వాటిపై మనస్సు పెడితే ఎంతో మాయాకరమైన లోకంలోకి తీసుకెళ్తుంది. ప్రపంచం ఎలా చెడగొడుతుందో మీకు తెలిసిందే. ప్రజలు ప్రేమ కొరకు ఎంతో దాహం కలిగి ఉన్నారు. దానికి బదులు దేనినైనా అంగీకరించడానికి సిద్దంగా ఉన్నారు. కాని ప్రేమకు బదులుగా ఎలాంటి వస్తువులు ప్రత్యామ్నాయం చేయలేవు. ప్రేమకు ప్రత్యామ్నాయం అధికారం కాదు. ఏ విషయాలు కూడా ఒక లేత స్నేహానికి ప్రత్యామ్నాయం కలిగించలేవు. అనేక సందర్భాలలో, మనకు ఏమి కావాలి, ఏమి ఇష్టం ఈ రెండు విషయాల మధ్య మనము ఎంతో అయోమయ స్థితిలో ఉంటాం. మనకు ఆహారం కావాలి కాని చాక్లెట్స్ కావాలి. అనవసరమైన విషయాలను ఆశిస్తూ ఉంటాం. క్రీస్తు ఏమన్నారు? నీకు కలిగిన దానిని ఇతరులకు పంచు. అది ధనం గురించి కాదు సమయం గురించి. ఇదే సంబంధం కలిగి ఉండడం అంటే. నీవు పంచే సామర్థ్యం. ఇతరులను సంతోషపరిచేలాగ. ఒక ఉద్దేశ్యము అర్థము కలిగిన వాటి కొరకు మన జీవితాలను అంకితం చేయాలి. తబిత తన కొరకు ఏమి ఉంచుకోలేదు. ఆమె ఇస్తూనే ఉంది. పై స్థాయిలో ఉన్న వారితో పొగిడించుకోడానికి ఆమె ఇవ్వలేదు. ఒకవేళ మన జీవితం అంతా పైనున్న వారిని పొగడటంలో గడిపితే వారు క్రిందవారిపై చిన్న చూపు చూస్తారు. క్రింది వరుసలో ఉన్న వారి ఎదుట తను చేసే పనులను బట్టి, ప్రజలు ఎల్లప్పుడు అసూయ చెందుతారు. ఇతరులకు ఇచ్చే హృదయాన్ని కలిగి ఉంది. కొన్ని సందర్భాలలో మనం అనుకుంటాం ఇతరుల సమస్యలు నేను ఎందుకు వినాలి నాకు చాలా సమస్యలు ఉన్నాయి అని. నీకు తెలుసా వినుట చాలా విలువైనది. వారు సమస్యల్లో ఉన్నప్పుడు వారిని నవ్వించడానికి వారి మాటలు వినడం ఎంతో విలువైనది. వారికి ఎలాంటి నిరీక్షణ లేనప్పుడు బైబిలు తెరచి బోధిస్తే - అది ఎంతో అర్థవంతంగా ఉంటుంది.

## 3. జీవించుటకు ఇతరుల సహాయం ఆమెకు అవసరం:

తను ప్రేమించిన వారితో కలిపి ఒక సమాజాన్ని ఏర్పరచినప్పటికీ ఇంకను అవసరతలో ఉంది. తన చుట్టూ ప్రజలు ఉండవలసిన అవసరత. వాక్యం ఈ విషయం చెప్పలేదు గాని నాకు అనిపించినది ఆమె సజీవంగా ఉండాలని ప్రజలు కోరుకున్నారనే విషయం నేను చదివాను. నేను ఖచ్చితంగా చెప్పగలను ఆమె జీవితంలో ఎలాంటి చేదు స్వభావం లేదు. ఎలాంటి బాధలేదు. తన గురించి పరితపించే లక్షణం లేదు. కనుక ఆమె మరణించినప్పుడు ప్రజలు ఆమె గురించి ఎంతో పరితపించారు. అప్పుడు నేను అనుకున్నాను ఒకవేళ ఆమె చేదు స్వభావం, వ్యతిరేక భావనలు, కోపం కలిగిన వ్యక్తి అయితే ప్రజలు ఆమె తిరిగి బ్రతకాలని కోరుకునే వారా? మనం మరణించాక మన గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలంటే ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది . ఒక నిమిషం కనులు తెరిచి చూసి వారు ఏమి మాట్లాడుతున్నారో వినాలనుకుంటాము. అది మన గురించి అనేక విషయాలు బహిర్గతం చేస్తాయి. ప్రజలు ఎంతో అభద్రత భావంలో ఉంటారు. అయితే ఏమి జరుగుతుంది. మనము మన గురించి మన జీవితాలను జాగ్రత్తగా చూసుకుంటాము. క్రీస్తు ఏమి సెలవిచ్చారు. – నీ సొంత ఒప్పుదలను తయారు చేసుకొని నీ సొంత ఒప్పుదలను తయారుచేసుకో అంటే సంఘం యొక్క నియమాలను అతిక్రమించు అని కాదు. నిజానికి వాక్యంలోని సత్యాలను నమ్మి కట్టుబడి ఉండాలి. ఏ రీతిగా ఆలోచిస్తామో ఏ రీతిగా నివసిస్తామో – వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలి. మనం ఎక్కడ నివసించినప్పటికీ మనం ఏమి చేయగలమో గమనించాలి. మనం ఎలాంటి పరిస్థితిలో ఉన్నా ముందుకు సాగాలి. ప్రారంభంలో చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు ఇతరులు మనలను మనం క్షమించుకోము గనుక. ఎలాంటి విషయాలలో మనలను మనం క్షమించుకోవాలి. మన జీవితంలో చేయని

విషయాల గురించి మనలను మనం క్షమించుకోవాలి, లేక చేయవలసిన పనులు సక్రమంగా చేయనందుకు.

మరణం జీవితాన్ని ముగిస్తుంది కాని సంబంధాలు కాదు. ఈరోజు తబిత ద్వారా ప్రోత్సహించబడి, నీవు గ్రహించావా, చింతించడంలో సందేహించడంలో నీవు సమయం వ్యర్థం చేసావు అని నేను తక్కువ మాట్లాడి ఉండి ఉంటే, అధికంగా విని ఉంటే, అధికంగా అర్థం చేసుకుని ఉంటే, అధికంగా తండ్రికి వ్రాసి ఉంటే, తల్లికి సోదరులకు, అధిక స్నేహ సంబంధాలు ఏర్పాటు చేసుకుని ఉంటే, అనేక మందిని దర్శించి ఉంటే, అధికంగా ఆహ్వానించి ఉంటే, తక్కువ తిని అధికంగా వ్యాయామం చేసి ఉండి ఉంటే, అయితే....... ఒకవేళ మనం ఎన్నుకున్నట్లైతే జీవితం ఎంతో విచారకరంగా ఉంటుంది. కానీ తబితకు ఎలాంటి విచారం లేదు. దేవుడు మనలను ఎంతో ప్రేమిస్తారు. గనుక మనకు ఎన్ని అవకాశాలు ఇచ్చినప్పటికీ ఇచ్చిన అవకాశాలను బట్టి దేవుడు ఎన్నడూ విచారించరు. ప్రజలు మరణం ఏదో అంటురోగం లాంటిది అనుకుంటారు. కానీ మరణం సహజంగా ఉండాలి. మనం చేయవలసిన పని ఏమిటంటే మనలో జీవం ఉన్నంత కాలం దానితో సమాధానం కలిగి ఉండాలి. తరువాత జ్ఞాపకాలను సృష్టించి – ప్రజల హృదయాలను తట్టిన తరువాత మృదువుగా తాకిన తర్వాత తబిత వలే మన ప్రేమతో ఈ లోకాన్ని వదలాలి. క్రీస్తు జీవించిన రీతిలో సంపూర్ణంగా జీవించాలి. ‘‘పాషన్ ఆఫ్ క్రైస్ట్’’ చిత్రము ఎంతో ఆశ్చర్యకరమైన చిత్రము. చివరిలో మన చుట్టూ ఉన్న వారికి ఏమి చెల్లించాలని చూడాలి అంతే గాని ఏదో బహుమానాలు, రాయితీలు రావాలని మనము ఎప్పుడు కోరుకునే రీతిగా ఉండకూడదు. మనచుట్టూ కుటుంబాలను నిర్మించాలని తబిత నేర్పిస్తుంది. ఎంతో ముద్రవేస్తుంది. మన శక్తిని ఇతరులకు శ్రమపడేలాగా జీవించుటకు ప్రజలు ఉండేరీతిగా.

సవాలుః ప్రత్యేకంగా మీ కుటుంబాన్ని ప్రోత్సహించు (1) సమయం తీసుకొని తోటి పని వారిని ప్రోత్సహించు (2) పొరుగు వారిని (3) బంధువులు (4) స్నేహితులు (5) క్రొత్త వారిని.

## 24. ఫిలిప్పీయుడైన చెరసాల నాయకుడు (రాజి చెరియన్)

**అ॥కా॥ 16:16-40**

ఫిలిప్పీలో దెయ్యములు పట్టిన ఒక స్త్రీని రక్షించెను. ఆమె యజమానులు పట్టణంలో అల్లరి రేపెను. పౌలు, సీలల వస్త్రాలు లాగివేసి, బెత్తములతో కొట్టి చాలా దెబ్బలు కొట్టి చెరసాలలో బంధించెను. ఫిలిప్పీ చెరసాల నాయడుకు వారి జాగ్రత్తగా కాపలా కాయాలని ఆజ్ఞాపింపబడెను. ~~ఈ~~ తీవ్రంగా గాయాల పాలైన, రక్తం కారుతున్న వారిని లోపల చెరసాలలో ఉంచి, కాళ్ళకు బొండాలు వేసి సంకెళ్ళతో బంధించిరి. పౌలు సీల ప్రార్థించుచూ కీర్తనలు పాడసాగిరి. బందీలు వాటిని వింటూ ఉన్నారు. ఎలాంటి సమయం స్థలం బోధించడానికి ఆరాధించడానికి.

- పౌలు సీలకు కలిగిన హింసలను ఏ రీతిగా చూస్తారు? ఎందుకు దేవుడు తన ప్రజలను ఇన్ని కష్టాల గుండా వెళ్ళనిస్తాడు.
- దేవుని కార్యాలు చేయడం వలన హింసకు గురియైన సమయము మరియు ఎప్పుడు అనే విషయాన్ని ధ్యానిద్దాం.
- పౌలు సీలలు గాయపరచబడి, అలసిపోయి, నిద్రలేక, సౌకర్యంగా లేక సంకెళ్ళతో బంధింపబడినప్పుడు ఆ రాత్రి కాలంలో పౌలు మరియు సీల కీర్తనలు పాడుతూ ప్రార్థన చేయుచుండుటను బట్టి మీరు ఏమి అనుకుంటున్నారు.
- నీ బాధలో నీ నిరుత్సాహములో దేవుని ప్రార్థిస్తావా?
- పౌలు, సీల దేని కొరకు ప్రార్థన చేస్తున్నారు? స్వతంత్ర్యం కోసం ప్రార్థన చేస్తున్నారా? ఒకవేళ అయితే దేవుడు సంకెళ్ళను తెంపి జైలు తలుపులు విరగ్గొట్టినప్పుడు వారు ఆ స్థలాన్ని ఎందుకు విడిచి వెళ్ళలేదు. ఆ తర్వాత అధికారులు వారిని వెళ్ళుటకు అనుమతించినా వారు ఎందుకు వెళ్ళలేదు.

- దేవుడు ఒక అద్భుతాన్ని ప్రదర్శించెను ఆరోజు. ఆ అద్భుతం ఏమిటి ? అది ఒక భూకంపమా? అది అన్యులకు పూజించే చెరసాల నాయకుడి కుటుంబ రక్షణ.
- ఏ విధంగా పౌలు సీల దేవుని అద్భుతాన్ని వినియోగించుకున్నారు?
- ఫిలిప్పీ నాయకుడు ఏ ప్రశ్న అడిగెను? (వా॥ 29)
- అతను అడిగే ప్రశ్నకు పౌలు వద్ద సమాధానం ఉందని, చెరసాల నాయకుడికి ఎలా తెలుసు? (వా॥ 17 చదివినట్లైతే పౌలు సీల, ఫిలిప్పీకి ఏమి బోధిస్తున్నారో తెలుస్తుంది).
- పౌలు యొక్క సమాధానం ఏమిటి?
- దేవుని వాక్యం విన్న తరువాత అతను ఏమి చేసినాడు?
- ఆయన ఎందుకు చేసెను?
- అతను మారు మనస్సు పొందిన తర్వాత అతను పౌలును సీలను కలసి విధానం ఎలా ఉంది?
- ఆ రాత్రి అతను, కుటుంబీకులు ఎందుకు బాప్తిజం తీసుకున్నారు? ఎందుకు మంచి స్థలం, సమయం కొరకు వేచియుండలేదు? (అది ఆదివారమైతే బాగుండేదేమో ఫిలిప్పీ సంఘం అంతా ఉండేవారు) బాప్తిజం పొందడానికి సరైన సమయం ఏది?
- ఇప్పుడు మనం ఇంత ముందుకు వెళ్ళాము గనుక పౌలు, సీల దేని కొరకు రాత్రి కాలంలో ప్రార్థన చేస్తున్నారని మనం అనుకుంటాము?
- ఇతరులకు మనం ఎలాంటి సాక్షులుగా, బోధించేవారిగా ఉన్నాము? రక్షించడానికి సాక్షులుగా ఉంటామా?
- ఎవరి కొరకు మనం సాక్షులుగా ప్రార్థన చేసేవారిగా ఈరోజు ఉన్నాము?

**పాటించవలసినవిః-**

- ఎవరికొరకు ప్రార్థన చేస్తున్నామో, రక్షణ కొరకు చేరుకోవాలనుకుంటున్నామో అలాంటి వారిని గురించి వ్రాద్దాము.
- దేవుడు అవకాశాలు ఇవ్వాలని, ధైర్యం మరియు అద్భుతాలు చేసి ఇతరులను చేరుకోడానికి సహాయం చేయాలని ప్రార్థన చేద్దాము.

## 25. అపోలో (డేవిడ్ నరోనా)

### చదువుడి అపో: 18: 24-28, 19:1

అపోలో ఒక మత ప్రచారకుడు, వాదించువాడు, సంఘ నాయకుడు, అపోస్తులుడైన పౌలుకు స్నేహితుడు.

అపోలో అను ఇతడు ఐగుప్తు నందున్న అలెగ్జాండ్రునకు చెందిన వాడు, రోమ్ సామ్రాజ్యమందున్న రెండవ అతిముఖ్యమైన పట్టణము మరియు మహా విశ్వవిద్యాలయానికి ఇల్లు లాంటిది. వృద్ధి చెందుతున్న యూదు జన సమూహము కలిగిన ప్రదేశము ఈ అలెగ్జాండ్ర్. అపోలో ఒక విద్వాంసుడు, మంచి వాచాలకుడు, తర్కించువాడు. క్రీస్తు జీవితం, సమాధి మరియు పునరుత్థానాలకు సంబంధించిన జ్ఞానం అతనిని సంపూర్ణము చేసెను. ఒక ఉపన్యాసకుడుగా వచనాలపై పట్టు ఉన్నవాడిగా వివరింపబడి, ఆత్మ సంబంధంతో ఖచ్చితంగా, ధైర్యంగా, సమాజ మందిరాలలో మాట్లాడుతూ బోధించెను. అపోల్లో సమాజ మందిరంలో ధైర్యంగా బోధించడం మొదలుపెట్టెను. ప్రిస్కిల్లా అకులయు అతని మాటలు విన్నప్పుడు అతని చేర్చుకొని దేవుని మార్గము మరింత విశదముగా వివరించెను.

ఇంటి నుండి దూరంగా ఐగుప్తు అలెగ్జాండ్రియా, యేసు గురించి ఎఫెసులో అపోలో బోధించెను. అపోలోకి బాప్తిజమ్ గురించి సరియైన అవగాహన లేదు. ఎవరో ఒకరు అతనితో ఉండి సువార్త అర్థమయ్యేలా అతనికి వివరించవలసి ఉంది. ప్రిస్కిల్లా అకులయు అతను సమాజ మందిరంలో మాటలాడుట విని అతని ఇంటికి తీసుకొని వెళ్ళి విశదముగా అతనికి నేర్పించడం మొదలుపెట్టెను. బహిరంగంగా ప్రజలలో అతనిని సవాలు చేయడం గాని బుద్ధి చెప్పడానికి బదులు ఒక ప్రేమతో కూడిన సహవాసంతో సరిదిద్దారు. దేవుని వాక్యాన్ని స్పష్టంగా వివరిస్తూ అతనిని నడిపించారు. జంట ఇంటికి వెళ్ళి వారి బోధనలను తప్పుబట్టలేదు. ఇరుగుపొరుగు వారికి అపోలో చేసే తప్పుల గురించి తెలియజేయడం గాని చేయలేదు. దానికి బదులు అతని యొద్దకు నేరుగా వెళ్ళి ప్రేమతో స్నేహితుడ్ని చేసుకుని సువార్తలో

అతనితో భాగస్వాములు అయ్యారు. ప్రిస్కిల్లా అకులయు నుండి అపోలో నేర్చుకొని శక్తివంతంగా వాక్యం బోధించెను. అతను సరిదిద్దబడ్డాడు, ప్రోత్సహించబడ్డాడు, బలపరచబడ్డాడు పరిచర్యలో. ప్రేమతో ఇతరులను నడిపించినట్లైతే మన సమాజాలు, సంఘాలు, ఏరీతిగా ఉంటాయి? ప్రజల జీవితాల కొరకు సమయాన్ని వెచ్చించండి.

అపోలో నుండి నేర్చుకోవలసిన గొప్ప విషయాలు ఏంటి?

మనం తప్పు చేసినప్పుడు ఇతరులు సరిచేస్తే అంగీకరించే తగ్గింపు ఆత్మ మనకు ఉందా?

అతని వలె ధైర్యంగా మనం వాక్యం బోధిస్తున్నామా?

అపోలో, అకలయులో ఎంత ఉపయోగకరంగా ఉండెను (వా॥ 27, 28)?

పరిచర్యలో నీవు సహాయకారిగా ఉన్నావా? ఏవిధంగా నీవు గొప్ప సహాయకులుగా పరిచర్యలో మారగలరు? ఇతరులతో మీరు మాట్లాడుతారా? నేను ఏ విధంగా అధికంగా సహాయం చేయగలను అని.

ప్రార్థనః- ప్రభువా, ఒకరి పట్ల ఒకరికి కనికరము దయచేయండి. దీని వలన ప్రేమలో సత్యాన్నీ ఇతరులతో మాట్లాడడానికి ప్రోత్సాహంతో ఇతరులను సరిచేయడానికి. ఇతరులకు సహాయం చేయడానికి సమయం గడపడానికి ప్రేమతో ఇతరులను సరిచేయడానికి సహాయం చేయండి. నన్ను సరిచేసినప్పుడు అంగీకరించే తగ్గింపు మనస్సుకు కలుగ జేయండి. నీ పరిచర్యలో ఉన్నవారికి పవిత్రమైన గొప్ప సహాయం చేసేవారిగా దీవించండి. ఆమెన్.

## 26. తుకికు – ఒక ప్రియ సహోదరుడు (దినేష్ జార్జ్)

నూతన నిబంధనలో తుకికు పౌలుకు తోటి పరిచారకుడు. అయిదుసార్లు అతని గురించి వ్రాయబడినది. (అపో 20:4, కొలస్సి 4:7, ఎఫెస్సి 6:21; 2తిమోతి 4:12, తీతు 3:12)

పౌలు యొక్క మూడవ ప్రయాణంలో అతనితో చేరెను (అపో 18; 23- అపో 21:26) ఇంకా 6తో కలిసి అపో 20:4వయ4; సోపత్రును, అరిస్తర్కును, సెకుందను, గాయిమును, తిమోతియును, త్రోఫియును, పౌలుతో కలిసి యెరుషలేము వరకు వెళ్తూ అన్ని సంఘాలను బలపరిచెను. తుకికు ఇది ఒక్క గొప్ప బాధ్యత. పరిచర్య నిమిత్తం వెళ్ళుటకు సిద్దపడెను. ఈ పరిచర్య ప్రయాణం ఎంతో అపాయకరం, కుటుంబం నుండి తమ ప్రజల నుండి నగరం నుండి దూరంగా వెళ్ళి సేవ చేయుటకు సిద్దపడెను.

ఈ యొక్క సందర్భంలో దేవుని పట్ల నీ ఒప్పుదల ఎలా ఉంది? పౌలుతో వెళ్తే అపాయం అని తెలిసి నేను వెళ్ళేవాడినా? దేవుని రాజ్యాన్ని బలపరచడానికి ఎలాంటి పరిచర్య ప్రయాణాన్ని ఎన్నుకుంటాను? నేను ఒక వేళ ముఖ్య నాయకుడ్ని కాకపోయినా వేరే ప్రాంతానికి వెళ్ళి సంఘాన్ని బలపరచడంలో కట్టడంలో సహాయం చేస్తానా? జీవితపు ఈ మలుపులో నేను పరిచర్య నిమిత్తం ప్రయాణం చేయగలనా? దేవుడు నన్ను ఎక్కడికి పిలుస్తున్నారు?

అపొస్తులుడైన పౌలు మరియు వైద్యుడైన లూక్ కాకుండా ఇతర సహోదరులతో కలిసి ఉండడం తుకికు అదృష్టం. ప్రతి ఒక్కరు ఊహించగలరు ఒకరి పట్ల ఒకరికి కలిగిన ప్రభావం ఈ సహోదరుల మధ్యలో ఎలాంటి వ్యక్తుల సహవాసంలో మీరు ఉన్నారు? వారి ప్రభావం నాపైన ఎలా ఉంది?

**చదువండిః ఎఫెస్సీ 6:21-22 మరియు కొలస్సీ 4:7-9**

పౌలు ఇతర సహోదరులతో కలిసి చెరసాలలో ఉండెను. పౌలు మరియు ఇతర సహోదరులు చెరసాలలో ఉన్న వారి పరిస్థితులను ఇతర సంఘాలకు తెలియజేయడానికి తుకికుని దూతలా పంపెను.

పౌలు, తుకికు గురించి తెలిపినవి – ‘‘ప్రియ సహోదరుడును, ప్రభువు నందు నమ్మకమైన పరిచారకుడును. ప్రభువులో సేవకుడును.

ఇతర సహోదరి, సహోదరులు, నీ గురించి ఏమనుకుంటారు నన్ను ఎలా చూస్తారు ఒక ప్రియ సోదరుడు/సోదరి? ప్రభువునందు నమ్మకస్తుడు? విశ్వాసి? సేవకుడు? ప్రభువునందు తోటి పరిచారకుడు, నేను ఏ విషయంలో మార్చుకోగలను.

**2 తిమోతి 4:12 నుండి తీతు 2:12 చదవండిః**

పౌలు ఎవరో ఒకరిని సంఘానికి పంపాలనుకున్నప్పుడు విశ్వాసి అయిన తుకికు సహోదరుడిని ఎన్నుకొనెను. నమ్మకం కలిగిన సహోదరుడు ఆది సంఘంతో సమర్పణ కలిగిన సేవకుడు అని పిలువబడిన ప్రేమ అతనిది. సేవ చేయటంలో ఎలా ఉన్నాను? ఏది నన్ను ఆపుతుంది? ఇతరులా నేనేనా? అనేక చిన్న చిన్న పనులు చేస్తూ సేవ చేయవచ్చు – ఇతర సోదరులతో ప్రార్థన చేయడం, ఇతరులను దర్శించడం, ప్రోత్సహించడం, రోగులకు ఉపచారం చేయడం, దుఃఖస్థులకు ఓదార్పునివ్వడం, ఆహారం తయారు చేయడం, సంఘం కార్యక్రమాలలో పాలుపంచుకోవడం, సేవ చేయడం ప్రారంభించండి.

సవాలుః సువార్త పరిచారకుడిగా నమోదు చేసుకో .. పరిచర్య నిమిత్తం వేరే పట్టణం వెళ్ళు (ఒకవారం, ఒక నెల, ఒక సంవత్సరం నువ్వు ఎంచుకో) సువార్త ప్రకటించుటకు సహోదరులను, సోదరీమణులను బలపరచుటకు.

# 27: తీతు (అబ్రహాము రాజ్‌కుమార్)

పరిచయం: తీతు ఒక అన్యుడు (గ్రీకు) పౌలు ద్వారా మార్చబడిన అతని పరిచర్యలో సహాయకుడు. ఆధ్యాత్మిక సహాయం కొరకు కఠిన సమయాలలో పౌలు, తీతు, తిమోతి ఇతర సహోదరులపై ఆధారపడేవాడు.

## <u>ముఖ్య ఘటనలు – తదుపరి సంభాషణ</u>

<u>గలతీ 2:1-3</u> అన్యులకు దేవుని కృపకు ఉదాహరణగా కనబడుటకు పౌలుతో కలిగి యెరుషలేము వెళ్ళెను.

<u>2 కొరంథీ : 8:16-18</u>. పౌలు ద్వారా ఎన్నుకోబడిన తన పొడిగింపుగా వెళ్ళి సవాళ్ళు ఎదుర్కొని కొరంథీ సంఘానికి పత్రికలు అందించుటలో.

<u>తీతు 1:4-5</u> శిష్యరికం చేయుటకు సంఘాన్ని కట్టుటకు క్రేతులోనే ఉండిపోయెను.

II. తిమోతి4:10 చివరిగా దలమతియకు లో సేవ చేసెను.

## <u>ఆలోచించుటకు ప్రశ్నలు:</u>

1. మారిన అన్యులందరి మధ్యలో నుండి పౌలు ఎందుకు తీతును ఎన్నుకున్నాడు అతనితో యెరుషలేముకు వెళ్ళుటకు.
2. కొరంథి సంఘానికి పౌలు తెలియజేస్తున్న సవాళ్ళను దృష్టిలో పెట్టుకుని (అతని పత్రిక ద్వారా) ఎందుకు పౌలు సమాచారం అందించుటకు మరల ప్రతిస్పందన తిరిగి తెచ్చుటకు తీతుపైన ఆధారపడినాడు.
3. పౌలు ఎందుకు తీతును నమ్మి క్రేతులో ఉంచెను?
4. పౌలు మరియు తీతుల మధ్య ఉన్న సంబంధాన్ని ఎలా వివరించగలవు?
5. ఒక్క గొప్ప నాయకుడిగా తీతును మార్చిన మూడు లక్షణాల గురించి తెలియజేయండి.

## <u>ఉపయోగించుట:</u>

- ఆధ్యాత్మికంగా మరణించిన ప్రపంచానికి ఒక కనిపించే దేవునిలో రూపాంతరం చెందిన వ్యక్తులుగా ఏ రీతిగా కనిపించగలం?
- తీతులో ఎలాంటి లక్షణాన్ని అనుసరించుటకు నీవు ఇష్టపడతావు?
- పరిచర్యకు ఏ రీతిలో ఒక వనరుగా ఉంటాము?

## 28. సీల – ప్రతి తుఫానులోను ఎదగాలి (జాకబ్ వర్ఘీస్)

అపో 15:22లో నము సీలను కలుస్తాము, ఆది క్రీస్తు సంఘంలో అతనొక చురుకైన నాయకుడు. సంఘము అయోమయం అనే తుఫాను గుండా వెళ్తున్న సమయం అది (అబద్దపు బోధలు) యూదా క్రైస్తవుల ద్వారా వ్యాప్తి చెందుతున్నప్పుడు రక్షింపబడటాని సున్నతి చేయించుకోవాలని క్రైస్తవులుగా మారిన అన్యులను బలవంతం చేయసాగారు. కౌన్సిల్ యొక్క నిర్ణయాన్ని అంటే ఒక సంఘానికి పౌలు మరియు బర్నబానితో కలిసి సీల ఎన్నుకోబడ్డాడు. 30-32 వచనాలలో మనం చూడవచ్చు ఏ విధముగా వారు దేవుడు వారిని ఉపయోగించుకుని అంతి యొక్క సంఘంలోనే సోదరీ, సహోదరులను ప్రోత్సహించడానికి బలపరచడానికి. ఆది సంఘంలో ఉన్న అతి ప్రాముఖ్యమైన మొదటి వరస నాయకుడు సీల కాదు, ఈ రోజుకి చూసినా ఎలాంటి గుర్తింపు లభించనప్పటికీ సంఘంలో సేవ చేసాడు. దేవుని ప్రణాళికను సాధించడానికి ఒక సామాన్యమైన స్థాయిలో ఉంటూ పౌలు మరియు బర్నబకు సహాయం చేసెను. మీరు సీల హృదయాన్ని చూసారా? స్థానం గురించి ఆలోచించక దేవుని పైన కేంద్రీకరణ కలిగి, మనుష్యులపైన కేంద్రీకరణపెట్టకుండా. అతని జీవితంలో దేవుని రాజ్యానికి మొదటిస్థానం ఇచ్చెను (1మత్తయ 6:33) అతను ఉత్తమమైన దానిని ఇవ్వడం మనం చూస్తున్నామా, లేక ఇతరులతో పేరుకు మాత్రం ఉన్నాడా? సంఘంలో సోదరీ, సహోదరులను ఏరీతిగా ప్రోత్సహించాలో ఆలోచించండి?

మన జీవితాలలో, ఇతరుల జీవితాలలో తుఫానులు వచ్చినప్పుడు సీల వలె మనం విశ్వాసంలో బలంగా ఉంచామా?

ఇక్కడితో కథ ముగియదు, పౌలు యొక్క రెండవ మాత్రలో అతనికి తోడుగా సీల ఎన్నుకోబడెను. అపో 15:40. సువార్తకు ప్రకటించడంలో సీల కూడా పౌలుకు కలిగిన దూకుడు స్వభావం కలిగియుండెను.

అపో 16, 22-34: ఫిలిప్పీ నగరంలో మరో హింస మనం చూడవచ్చు, వారిని కొట్టి, ఈడ్చి చెరసాలలో వేసెను. దేవుడ్ని నిందించడానికి బదులు పౌలు మరియు సీల పాటలు పాడుతూ దేవునిని ప్రార్థన చేస్తుండెను. థేసులోనిక్‌లో ప్రజలు వారిని చంపడానికి చూస్తున్నారు అది ఎదుర్కొని (అపో 17 4 -5) ఇంకొక వ్యతిరేకతను ఎదుర్కొనడానికి బెరియాకు వెళ్ళెను (అపో 17: 10-14).

మరలా కొరంథిలో నొప్పించు యూదులను ఎదుర్కొన్నారు (అపో 18:5-8) ఈ అన్ని తుఫానులలో, తన జీవితంలో ఉన్న తుఫానుల కంటే యేసును ఆయన పరిచర్యను పెద్దదిగా చూసెను. ప్రతి తుఫానులో అతనికి కలిగిన శారీరక బాధ కంటే ఆత్మలు రక్షింపబడినప్పుడు కలిగే ఉల్లాసాన్ని బట్టి ఆనందించెను. మన జాతకంలో ఎదుర్కొనే తుఫానులు, శోధనలను బట్టి ఎలా స్పందిస్తాం? ఇతరులను నిందిస్తామా? చివరిలో సీలను గురించి చెప్పాలంటే ఇంతకన్నా గొప్ప వచనం దొరకదు. 1 పేతురు 5:12, పేతురు ఈ విధంగా సెలవిచ్చెను సీల ఒక విశ్వాసంతో కూడుకున్న సహోదరుడు.

## 29. డా॥ లుకా (జేసు ఫేలిక్స్)

**<u>చరిత్ర:</u>**

ఖచ్చితంగా యూదుడు కాదు, కాని ఆరోజుల్లో గ్రీకు సంస్కృతిలో ఎదిగెను. గ్రీకు నుండి మతం మార్చుకుని బైబిల్‌లో పుస్తకం వ్రాసే అవకాశం లభించిన ఏకైక వ్యక్తి. అతను ఒక వైద్యుడు, మరియు ఒక శిష్యుడు, పౌలు యొక్క పరిచర్య యాత్రలో తోటి పనివాడు. లూకా సువార్త రచయితగా అతను 35 ఉపమానములను వ్రాసెను, అందులో 19 కేవలం ఈ సువార్తలో మాత్రమే ఉన్నాయి. ఎవ్వరూ చెప్పని ప్రభువు యొక్క 6 అద్భుతాలను తెలియజేసెను. ఒకవేళ పరిశుద్ధాత్మ ప్రేరేపించకపోతే లూకా వ్రాయడానికి మంచి సమరయుడు, ధనవంతుడైన వెట్టివాడు, తప్పిపోయిన కుమారుడు మరియు ధనవంతుడు లాజరసు.

అపోస్తులుల కార్యములు ముఖ్యమైన బంధాన్ని సువార్తలు మరియు పత్రముల మధ్య బంధాన్ని ఏర్పాటు చేసాయి. అపోస్తులుల కార్యములు లేకుండా నూతన బంధన సంఘాలు రోమా, కొరంథి, గలతీ ... ఎలా ఉండేవో ఊహించలేము.

అపోస్తులుల కార్యములలో, 3 విభాగాలున్నాయి (అపో 16: 10-40, అపో 20 5-21, అపో 27: 1-28). ఈ వ్యాసాలలో లూక్ తనే వివరించే వ్యక్తిగా మారారు, ఎందుకంటే అతను పౌలుతో పరిచర్య యాత్రలో పాల్గొన్నందుకు.

**<u>ధృఢసంకల్పం:</u>**

1. ఒక పరిచారకుడిగా లూకా తన వైద్య శిక్షణను ఒక పనిముట్టుగా ఉపయోగించుకుని సువార్తను ముందుకు నడిపెను.
2. లూకా తనకు గొప్పతనం కలిగించుటకంటే, యేసుకు మరియు పరిశుద్ధాత్మకు మహిమను తెచ్చెను.

3. లూకా, పౌలు పట్ల విశ్వాసం ప్రదర్శించెను. పౌలు యొక్క చీకటి గడియలలో అందరూ ఒదిలి వెళ్ళినప్పటికీ అతను పౌలులోనే ఉన్నాడు (2తిమోతి 4:11) ఇలాంటి సమయాల గుండా వెళ్తున్నప్పుడు (2 కొరంథి 11:23-27), ఎన్నిసార్లు పౌలు దేవునికి కృతజ్ఞత చెల్లించి ఉండి ఉంటాడో అంతమంది తోటి పనివానిని సేవకుడిని ఇచ్చినందుకు.

4. కొనె పనివానివలె లూక్, పౌలు యొక్క పరిచర్యలో చురుకుగా పాల్గొన్నాడు. (కొలస్సీ 4:14, ఫిలేమోను 24) కాని అతనికి ఒక మంచి వ్రాసే సామర్థ్యం కలిగినందున దానిని ఉపయోగించి అనేక మంది జీవితాలను, తట్టుటకు ఉపయోగించెను. కేవలం ప్రజల జీవితాలను మార్చడమే కాక, లూకా సువార్త మరియు అ॥కా॥లు పుస్తకాలు క్రీస్తుని ప్రపంచవ్యాప్తంగా కట్టుటకు ఉపయోగపడినవి.

5. ప్రభువు యొక్క నాయకత్వానికి లూకా విధేయుడు. ప్రభువు నడిపించిన మార్గంలో నడుచుటకు లూకా కట్టుబడి ఉన్నాడు.

<u>విన్నపము</u>

1. దేవుడు మనలకు దీవించిన తలాంతులను ఆశీర్వాదాలను మన సామర్థ్యాలను మనము గుర్తిస్తున్నామా? వాటిని వ్రాసుకొని సహాయం తీసుకుని ప్రభువు మహిమార్థం ఉపయోగిద్దాం.

2. పౌలుతో, లూకు ఉండవలసిన అది ఒక గొప్ప ప్రోత్సాహం. అలాగా మన ఆధ్యాత్మిక గురువుతో కలసి పనిచేసి ఒక భాగస్వామ్యం కలిగి ఉండి దేవునికి మహిమ తెచ్చే పనిచేద్దాం.

## 30. ఒనేసిము – ఉపయోగకరము (బెన్ని సోజా)

### ఫిలేమోను 10, 11

పౌలు ఈ పత్రికను ఫిలేమోనుకు వ్రాస్తూ ఒక పారిపోయిన బానిసకు తిరిగి పరిచయం చేయమని సెలవిస్తున్నాడు. ఒనేసిము (అనగా ఉపయోగకరము). ఆ రోజులలో 60 మిలియన్ల బానిసలు రోమా సామ్రాజ్యంలో ఉండేవారు అని చెప్పబడేది. యజమాని నుండి తప్పించుకుని పారిపోయే వారిని కనికరం లేకుండా హింసించేవారు. ఒక వేడి లోహంతో నుదుటిపై కాలుస్తూ మరణించేంతగా, రోమాలో పౌలు చెరసాలలో ఉన్నప్పుడు అదృష్టవశాత్తు ఒనేసిము అక్కడ పౌలును చేరుకున్నాడు, అది అతని జీవితాన్ని మార్చి వేసింది. అతని పేరుకు తగినట్టుగా, యేసు శిష్యుడై ఉపయోగకరంగా మారాడు.

### నిరుపయోగమైన గతం

బానిసలతో నిష్పక్షపాతంగా ఉండుడని దేవుడు ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించెను. కాని ఒనేసిము చెడ్డపేరు కలిగిన వ్యక్తి. బహుశా దొంగతనం (వ॥ 18-19) బద్దకం (వివిస్ ॥) వీటన్నిటికి తోడు మోసంతో యజమాని నుండి పారిపోయెను. ఫిలేమోను ఇతని గురించి ఆలోచిస్తే ఏమి ఆలోచించాలి? ఎక్కువ శిక్ష ఇతనికి పడాలి అని.

కాని, ఒనేసిముకు యేసు నామంలో మారే అవకాశం లభించినప్పుడు, అవకాశాన్ని సద్వినియోగపరచుకున్నాడు. ఎంతగా ఎన్ని సార్లు నీవు నీ గత జీవితంలోకి మళ్లా వెళ్తూ ఉంటాం. (యెషయ 43:18) నీ జీవితంలో ఎవరైనా ఒక పౌలు లాంటి వాడు ఉన్నాడని, అతను నీ పనికిరాని గతం నుండి వెలకట్టలేని ముందుకు తీసుకెళ్ళగలడని.

**విలువైన జీవితంః**

ఒనేసిము తిరిగి తన యజమాని వద్దకు వెళ్ళాలి అని పరిష్కారం కాని సంబంధాలను పరిష్కరించుకోవాలని, తన సౌకర్యాలను రోమ్‌లో ఒదిలి అది ఎంతో అపాయకరమైనను ఎంతో నాయకత్వ లక్షణం - వాక్యపరంగా (మత్తయి 5:9) పొగడబడని ఇంకొక నాయకుడు కథలో ఫిలేమోను. తన గాయాలను హక్కులను ఒదులుకునే, పారిపోయిన బానిసయైన ఒనేసిముకు ఒకే చనిపోయిన సహోదరుడిగా అంగీకరించే మనస్సు కలిగి కేవలం ఫిలేమోను బాధ కలిగించిన వానిని క్షమించడమే కాకుండా ఒక నల్ల గొఱ్ఱెను అంగీకరించేలా. వీరు ఇంకా ఈ రోజుల్లో కూడా పొగడబడని నాయకులు, బాధపెట్టిన వారిని కూడా గాయాన్ని క్షమించేవారు, యేసుకు మహిమను తెచ్చే వాటిపై ధ్యాస ఉంచుతూ - ఆత్మలను రక్షిస్తూ ఈ వ్యక్తులు క్షమించి పరిష్కరించుకోవడం వీరికి అంత సులువు అని మీరు అనుకుంటున్నారా. నేను నమ్ముతున్నాను రాబోయే రోజులలో సంఘాన్నీ నాశనం చేసే హింస మనలో నుండే వస్తుంది అని, పరిష్కరించని సంబంధాలు, గాయాలు ఇబ్బందుల రూపంలో. అలాంటి విషయం మీలో ఏదైనా ఉందా? నిన్ను ముందుగానే నాశనం చేయడం మీరు గమనిస్తున్నారా? ఎవరి నుండి మీకు సహాయం లభిస్తుంది అని మీరు అనుకుంటున్నారు?

ఒక సాహసంతో ఒక ఒప్పందలతో నిజమైన నాయకులు అవుదాం, సూర్యాస్తమయం కాకముందే సమస్యలు పరిష్కరించుకునే వారి వలె, సంఘాన్నీ ప్రకాశవంతంగా మార్చేవారి వలె.

## 31. ఎఫఫ్రొథితు – జీవితాన్ని ఫణంగా పెట్టిన ఉపచారకుడు. (రమేష్ చారీ)

వాక్యపఠనం – ఫిలిప్పీయులకు 2ః 25-30; 4ః18.

బైబిలు చరిత్రలో ఎఫఫ్రొథితు ముఖ్యమైన పాత్రను పోషించెను. ఆయన పేరు వెంటనే గుర్తింపుకు నోచుకోనప్పటికీ. ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రికలో రెండు సార్లు ఇతని పేరు వ్రాయబడినది. పౌలు చెరసాలలో గడిపిన వారిలో ఒకడును, అసలైన వ్రాతప్రతిని ఫిలిప్పీయులకు, ఫిలిప్పీ సంఘానికి అందించిన వ్యక్తి ఎఫఫ్రొథిస్. పౌలు రోమ్‌లో గృహ నిర్భంధానికి గురైనప్పుడు, ఫిలిప్పీ సంఘము పౌలుకు బహుమానం పంపించాలన్నప్పుడు, ఈ బహుమానాలు దేవున్ని సంతుష్టపరిచే అర్పనలుగా వుండాలని పౌలు వివరించెను. ఎఫఫ్రొథితు ద్వారా ఫిలిప్పీ విశ్వాసులు కావాల్సిన సామాగ్రిని రోమ్‌కు పంపించేవారు.

తన సొంత సంఘము నుండి ఎఫఫ్రొథితు విశ్వాసములో బహుమానాలు అందించేవాడు. పౌలుకు సేవ చేయడం ద్వారా ప్రభువుకు సేవ చేస్తూ, ఎఫఫ్రొథితు రోగియై చావుకు సిద్దమైయుండెను. దేవుడు కనికరముతో మంచి ఆరోగ్యాన్ని ఇచ్చి, పౌలు అతని స్నేహితునికి ఫిలిప్పీ పుస్తకమును ఇచ్చి ఇంటికి పంపించెను.

ఫిలిప్పీయులకు పొట్లము అందించిన రాయబారి ఎఫఫ్రొథితు. పౌలుకు "సహోదరుడి" కంటే ఎక్కువ (ఒకే కుటుంబానికి చెందిన వాడివలె) ఒక జతపనివాడు (ఒకే ఉద్దేశ్యం కొరకు పనిచేసే), తోటి యోధుడు, తోటి సైనికుడు (ఒకే కష్టాన్ని పంచుకొనే) ఎఫఫ్రొథితు ఒక ఆరాధన, త్యాగం కలిగిన వ్యక్తి. ఇతరుల ఆసక్తిని ముందు ఉంచి క్రీస్తుకు కలిగిన ఆలోచనలను మాదిరిగా ఉంచెను. (ఫిలిప్పీ 2ః4-5).

తన ఆరోగ్యం పాడయ్యే దాక పౌలు తరపున శ్రమించెను. అనారోగ్యము పాలైనప్పటికీ, అతని గురించి ఆలోచించక, తన అనారోగ్యం వార్త సంఘానికి తెలియడం ఇష్టం లేదు. ఆ వార్త తెలిసినందుకు కొంచెం ఒత్తిడికి లోనైయున్నాడు.

ఈ పత్రిక చివరిలో ఎఫఫ్రొథితు గురించి వ్రాస్తూ, నాకు రావాల్సిన దానికంటే అధిక జీతం ముట్టినది అని. మీకు ఎఫఫ్రొథితు ద్వారా పంపిన బహుమానాలు అందాయి. అవి మనోహరమైన సువాసనము, దేవునికి ప్రీతికరము ఇష్టమైన యాగములు (ఫిలిప్పీ **4:18** ఆ తరువాతి వచనంలో దేవునికి మొదటి స్థానం ఇచ్చేవారిని దేవుడు జాగ్రత్తగా చూసుకుంటాడు అనే వాగ్దానం ఉంది. దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు నందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును)

దేవుని రాజ్యం కొరకు తన్ను తాను సమర్పించుకునే వ్యక్తి అయిన ఎఫఫ్రొథితు, అనేకమందికి లాభం చేకూరేలా, మర్యాదకు అర్హుడు, అతను ఉండుట ఆనందానికి మూలము.

**ఈరోజు మన ప్రార్థనా సమయంలో ఆలోచించాల్సిన కొన్ని ప్రశ్నలు:-**

- ఎఫఫ్రొథితు గురించి పౌలు ఈలాగు వివరించెను ఇతను నీ జతపనివాడు, నాతోడి యోధుడు అని, సంఘంలో ఉన్న అనేకమంది నిన్ను ఏ రీతిగా గుర్తిస్తారు?
- పౌలుకు సహాయ సహకారాలు అందించడానికి ఎఫఫ్రొథితు తన జీవితాన్ని అపాయంలో పడేసుకున్నాడు. నీకు ఇబ్బంది కలిగినప్పటికీ నీవు ఏయే విషయాలలో దేవుడి పరిచర్యకు పరిచారకులకు సహాయాన్ని అందుస్తున్నావు?

ఒక విషయాన్ని గుర్తుంచుకుందాము ఎఫఫ్రొథితు తన గుర్తింపు కొరకు ఏమీ చేయలేదు, క్రీస్తు మహిమ నిమిత్తమే చేసెను, కనుక మనమునూ అలానే ఉండాలి.

ఇంకను ధ్యానం కొరకు చదవవలసినః ఫిలిప్పీ 2ః14 కొలస్సీ 3ః17, 23-24.

# 1. బెసలేలు (జెర్రి ఉత్తంగి)

## నిర్గమకాండము 35:30, 36:5

**దేవుని మహిమ పరచుటకు ఎన్నుకొనెను.**

వచనం 30-33, బెసలేలు అను వ్యక్తి దేవుని చేత ఎన్నుకొనెను మరియు దేవుడు అతన్ని ఆత్మతో నింపెను, మరియు శక్తి, తెలివితో కూడా నింపెను. అదే విధముగా మనము కూడా దేవుడి చేత లోకము సృష్టించబడక మునుపే ఎన్నుకోబడిన వారము. (ఎఫెసీ 1:4) దేవుని యొక్క కార్యము చేయుటకు, ఆయన మనకు ముందుగానే సిద్దపరచి ఉంచెను. (ఎఫెసీ 2:10)

**దేవుడి పిలుపును సందేహిస్తున్నామా?**

చాలా సార్లు మనము దేవుడు నన్ను ఎన్నుకోలేదు, నేను దేనికి పనికిరాను, దేనిని నేను సరిగ్గా చేయలేను అనుకొందుము. కాని ఈరోజు నీవు దేవుడి రాజ్యంలో దేవుడి చేత ఎన్నుకోబడ్డావు అంటే దేవుడు నిన్ను ప్రత్యేకముగా చూస్తున్నాడు. దేవుడి చేత ఎన్నుకోబడి, క్రీస్తు ద్వారా కడగబడిన మనము దేవుడి ఆత్మ చేత నింపబడిన వారము. దేవుడి ఆత్మ మనకు శక్తిని దయ చేస్తుంది కాబట్టి ఆ శక్తిని మనము దేవుడి పని గురించి ఆయన సంఘ అభివృద్ధి కొరకు, ఆయన మహిమ కొరకు వాడవలెను. (I కొరింథి 12:7-11, రోమా 12: 6-8, I పేతురు 4:10-11).

**ఇతరులకు నేర్పించడం**

వచనం 34 ప్రకారం దేవుడు బేసలేలును మరియు అహోలీయాబును ఇతరులకు నేర్పించడం కొరకు ఎన్నుకొనెను. వారిని తన మహిమ ఇతరులకు చాటేందుకు వారిని ఎన్నుకొనెను. ఈ రోజు నీవు అదే విధంగా పిలువబడిన వారిగా ఉన్నావు.

**దేవుడు మనకు ఇచ్చిన సామర్థ్యం ఏమిటి?**

అది పాటలు పాడటం, సేవ చేయడం, బోధించడం, చిన్న పిల్లలు మనస్తులకు, క్యాంపస్ వాళ్ళకు బోధించడం, నేర్పించడం, పరిశుద్ధ గ్రంథము నేర్పించడం, అనువాదం చేయడం, సందేశాన్ని సిద్దపరచడం, వంట చేయడం, అన్నం సిద్దపరచడం. ఇలాంటి వాటిలో దేనికైన మనము ఉపయోగిస్తున్నామా లేదా? మరియు ఇతరులను సంఘానికి తీసుకురావడం వారికి నేర్పించడం?

**బాధ్యత కలిగిన సేవకులుః-**

నిర్గమ కాండము 38ః 21-23 (ప్రకారం బసలెలును మరియు అహోలియాబును దేవుడు చేసిన విధంగా ప్రతిది వారు సిద్దపరచియున్నారు. (నిర్గమ 35ః4-5) ఇక్కడ వాళ్ళిద్దరు చేసిన ప్రతి పనిని మోషీ నాయకుడికి చెప్పి సలహా తీసుకున్నారు అని అతనికి సమర్పించియున్నారు.

**నీవు దేవుడి పనిలో నిలకడగా ఉన్నావా?**

దేవుడి పని పట్ల నీవు శ్రద్దగా ఉండి బాధ్యతగా ఉండి ప్రతీ విషయాన్ని చర్చించి దేవుడి కార్యాన్ని సరిగ్గా నడిపిస్తున్నావా?

**చేయవలసినవి**

1. దేవుడు నిన్ను ఎన్నుకున్న విధానాన్ని బట్టి, దేవుడు నీ పట్ల చేసిన క్రియలను బట్టి దేవుడి ప్రార్థన చేసి కృతజ్ఞతలు చెల్లించుము.

2. దేవుడి నీకిచ్చిన ఆత్మఫలమును గుర్తించి దేవుడి కార్యం చేయడానికి ఏ విధంగా వాటిని అమలుపరచిన విషయాన్ని చర్చించండి.

3. ప్రార్థన చేసి ఇతరులతో సమయం కలిగి వారికి బోధన చేసి వారి జీవితాన్ని సరిగ్గా మారడం గురించి ప్రార్థన చేయండి.

## 10. ఓబద్యా (క్రిస్టీ వర్గీస్)

1. రాజులు 18:1-16 - ఓబద్యా - ఒక సాధారణమైన మనిషి. ఆయన అదనపు అసాధారణమైన ధైర్యాన్ని చూపించాడు.

సమరయ దేశం మూడున్నర సంవత్సరాల పాటు తీవ్రమైన, దీర్ఘకాల కరువు గుండా వెళ్తున్నది. దేవుడు కృప కలిగి వర్షాన్ని పంపాలనుకున్నారు. సమరయలోని ఆహాబు చెడ్డరాజు, అయినప్పటికీ దేవునికి భయపడే ఓబద్యాను నమ్మి ఉన్నారు. ఒబద్యా రాజభవనంలో నిర్వాహకుడుగా పని చేస్తున్నారు. ఓబద్యా అనగా "దేవుని గురించి పని చేసేవారు".

( V.3.4) ఇక్కడ మనకు అర్థమవ్వాల్సిన విషయం ఏమిటంటే ఆయన నిజమైన దేవుని పనివాడుగా ఉన్నారు. ఆయన ఎంతో ధైర్యవంతుడు మరియు దేవుని పట్ల భయభక్తులు కలిగిన వాడై ఉన్నారు.

- రాజభవనంలో పనిచేస్తూ రాణిగారికి విరుద్ధంగా వెళ్ళడం అన్నది సాధారణమైన విషయం కాదు. ఇలాంటి పని చేయడం ద్వారా ఆయనకు ఎన్నో కష్టాలు రావచ్చు, ఇంకా మరణశిక్ష కూడా విధించవచ్చు. అయినప్పటికీ ఓబద్యా అదనపు అసాధారణమైన ధైర్యాన్ని చూపించాడు. ఆయన రాణి జెబెల్ దగ్గర ఉన్న వందమంది ప్రవక్తల్ని రక్షించడానికి చాలా ధైర్యం చూపించాడు. ఎందువల్ల అంటే వారు రాణి దగ్గర చాలా కష్టాలకు గురి అవుతున్నారు. వారిని ఆయన దాచి ఉంచడమే కాకుండా వారికి కావాల్సిన అహారాన్ని కూడా అందించారు. ఇది ఎంతో దయతో కూడిన పని.

- మనము దేవిని చేత, మనుషుల చేత నమ్మబడతాము. ఎప్పుడైతే దేవునికి భయపడతామో.

( V.5.6) ఆహాబు ఆయనను ఎంతగానో నమ్మి ఉన్నారు గనుక, ఆ కష్ట సమయంలో పశువుల మందకు గడ్డి తీసుకొని రావడానికి ఒబద్యాను పంపారు. ఎందుకంటే ఆ పని జరిగించడానికి, ఆయనపై ఉన్న నమ్మకాన్ని బట్టి.

( V.8-116) ఎలైజా కూడా ఆహాబునకు తనకు ఓబద్యాను మధ్యవర్తిగా ఉపయోగించుకున్నారు ఎందుకంటే ఆయన తనను ఎంతగానో నమ్మి ఉన్నారు.

ఓబద్యా తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ప్రవక్తల్ని కాపాడాడు. దీని ప్రకారంగా చూసుకుంటే ఓబద్యా ధైర్యవంతుడా? అయితే ఎలైజాతో మాట్లాడినప్పుడు